
# మన జనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

సంపుటి : 6 సంచిక : 236 పేజీలు : 8 వెల : రూ.2/- ఆదివారం 20 సెప్టెంబర్ 2026 వైయస్ఆర్ కడప

Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


# విశాఖకు గోదావరి జలాలు






- రోజుకు 2 టీఎంసీలు ఇస్తాం...
- వచ్చే ఏడాది నుంచి నీటికి కొరతే ఉండదు
- నగర అభివృద్ధిని ఎవరూ ఆపలేరు
- గత రెండేళ్లలో రూ.2.21 లక్షల కోట్ల పెట్టుబడులు
- సింహాద్రి అప్పన్న, కనకమహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో నగరానికి మంచి చేస్తా
- పేదల ఆత్మగౌరవానికి పట్టాభిషేకం చేశాం
- త్వరలో మరో 10 వేల మందికి పట్టాలు
- పంచ గ్రామాల భూ సమస్యకు కూడా పరిష్కారం
- పేదలకు పట్టాల పంపిణీ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**విశాఖపట్నం,మన జనప్రగతి సెప్టెంబర్ 19:** విశాఖపట్నానికి త్వరలో రోజుకు రెండు టీఎంసీల నీటిని అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో శనివారం మధ్యాహ్నం నిర్వహించిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. డేటా సెంటర్ల రాకతో విశాఖలో నీటి కొరత వస్తుందంటూ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, అది నమ్మవద్దన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. దాంతో తీవ్రమైన నీటి కొరత వచ్చిందన్నారు. వచ్చే ఏడాది నుంచి నీటికి ఎటువంటి సమస్య ఉండదని ఆయన భరోసా ఇచ్చారు. పోలవరం మిగతా2లో...



# యూపీఐపై చార్జీల కత్తి

- ప్రజల చెల్లింపులపై కొత్త భారానికి రంగం సిద్ధం
- మోడీ సర్కారు డిజిటల్ మోడల్‌కు ఇదేనా కొత్త దిశ?
- డిజిటల్ ఇండియా అంటూ కేంద్రం ప్రచారం
- ఎండీఆర్ పేరుతో వినియోగదారులపై పరోక్ష వడ్డన!
- కేంద్రం నిర్ణయంపై ఆర్థిక నిపుణులు విస్మయం

**న్యూఢిల్లీ:మన జనప్రగతి సెప్టెంబర్ 19:** డిజిటల్ ఇండియా.. నగదు రహిత ఆర్థిక వ్యవస్థ.. ఆర్థిక సాధికారత అంటూ ప్రచారం చేసుకుంటున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇప్పుడు యూపీఐ వ్యవస్థలో ఛార్జీల చర్చను తెరపైకి తెచ్చింది. ప్రజల రోజువారీ జీవితంలో అంతర్భాగంగా మారిన యూపీఐపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించే నిర్ణయం.. డిజిటల్ చెల్లింపుల సౌలభ్యంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రజలకు ఉచితంగా, సులభంగా అందుబాటులో ఉన్న వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన సమయంలో.. నిర్వహణ ఖర్చుల పేరుతో కొత్త ఆర్థిక నమూనాను తీసుకురావడం ఎందుకు? ప్రజలపై పరోక్ష భారం పడనుందా? మిగతా2లో...

## రష్యాపై కఠిన ఆంక్షల బిల్లుపై
# ట్రంప్ సంతకం

### - భారత్‌కు 100 శాతం టారిఫ్ ముప్పు..!




**వాషింగ్టన్:మన జనప్రగతి సెప్టెంబర్ 19:** రష్యా నుంచి చమురు, గ్యాస్ దిగుమతి చేసుకునే దేశాలపై అత్యధికంగా 100 శాతం వరకు సుంకాలు విధించే నూతన ఆంక్షల బిల్లుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారికంగా సంతకం చేశారు. మిగతా2లో...




## సాంస్కృతిక పునరుజ్జీవనానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి కందుల దుర్గేష్

## విశాఖకు తాగునీటి కొరత
# రాకుండా సమగ్ర ప్రణాళిక





## జీవీఎంసీ ఎన్నికలు
# అత్యంత కీలకం

● అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థుల ఎంపిక ● అధినేత చూపించిన మార్గమే అనుసరణీయం ● అపోహలకు అవకాశం ఇవ్వవద్దు ● కూటమి స్ఫూర్తిని నిలిపేలా నడుచుకోవాలి ● జనసేన ఆత్మీయ సమావేశంలో పార్టీ పీఏసీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్





## 50 ఏళ్లు నిండిన అర్హులైన
# నేతన్నలకు పెన్షన్లు

### - అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు: మంత్రి సవిత



**పెనుకొండ మన జనప్రగతి సెప్టెంబర్ 19:** 50 ఏళ్లు నిండిన అర్హులైన నేతన్నలందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. పెన్షన్ దరఖాస్తుల పరిశీలనలో అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం పెనుకొండ లోని తన క్యాంపు కార్యాలయం నుంచి అన్ని జిల్లాల చేనేత, జౌళి శాఖాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొత్త పెన్షన్లకు రాష్ట్రవ్యాప్తంగా లి16,521 దరఖాస్తులులి వచ్చినట్లు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా తెలిపారు. అర్హుల ఎంపిక కోసం ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేపడుతున్నామని, ప్రస్తుతం మిగతా2లో...

మనజనప్రగతి
20 - 09 - 2026

# విశాఖకు గోదావరి జలాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకు వచ్చిన గోదావరి జలాలను విశాఖకు తీసుకువస్తామని, అందుకు అవసరమైన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించానన్నారు. రెండు టీఎంసీలు సరిపోవు అంటే 10/15/20 టీఎంసీలు...ఎంత నీరు కావాలంటే అంత తీసుకువస్తామని చెప్పారు. పరిశ్రమలకు, తాగునీటికి ఇబ్బంది లేకుండా సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేకమైన పైపులైన్ల ద్వారా ప్రతి ఇంటికీ నీరు చేరేలా ప్రణాళిక తయారుచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముందు మంత్రులు, జిల్లా అధికారులు, నాయకులు నీటి సమస్యపైనే చర్చించానన్నారు. **విశాఖ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు** విశాఖపట్నానికి పెద్దఎత్తున పరిశ్రమలను తీసుకువస్తున్నామని, ఈ నగరం అభివృద్ధిని ఎవరూ ఆపలేరని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. గత రెండేళ్లలో రూ.2.21 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని, వాటి ద్వారా 1.86 లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. విశాఖ ఉక్కు...ఆంధ్రుల హక్కు అని సాధించుకున్న స్టీల్‌ప్లాంటుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.11,440 కోట్ల ఆర్థిక సాయం ఇప్పించి, దానిని మళ్లీ గాడిలో పెట్టామన్నారు. మాది విశాఖపట్నం...అని ఇక్కడివారు గర్వంగా చెప్పుకునేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. పరిశ్రమలు తేవడం తన బాధ్యత అని, వాటిని సద్వినియోగం చేసుకొని, పేదరికం నుంచి బయటపడాలని పిలుపునిచ్చారు. సింహాద్రి అప్పన్న, కనకమహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో నగరానికి మంచి చేస్తానని, అంతా సంతోషంగా ఉండాలనేదే తన అభిమతమన్నారు. **త్వరలో పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారం** ఇప్పుడు పదకొండు మండలాల పరిధిలో పేదలకు రూ.8,874 కోట్ల విలువైన పట్టాలు ఇచ్చి వారి ఆత్మగౌరవానికి పట్టాభిషేకం చేశామని, త్వరలో పంచగ్రామాల భూ సమస్యకు కూడా కోర్టు నుంచి పరిష్కారం తెచ్చి 12,149 మందికి పట్టాలు ఇస్తామన్నారు. వారితో పాటు విశాఖలో మరో పది వేల మందికి పట్టాలు ఇవ్వాలని గుర్తించామన్నారు. ఇదే పనిపై ఉండాలని కలెక్టర్‌ను ఆదేశించానన్నారు. నగరంలో పరిశుభ్రత బాగుందని, పచ్చదనం పెంపుపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. రుషికొండపై వైసీపీ నిర్మించిన భవనంపై కూడా త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. **విశాఖ గర్వపడేలా పరిశ్రమలు తెస్తున్నాం** రాష్ట్రంలో విశాఖపట్నం తలసరి ఆదాయమే ఎక్కువని, విశాఖపట్నం అంటే తనకు ప్రత్యేకమైన అభిమానమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. హుద్‌హుద్ సమయంలో తాను చేసిన పనులు చూసి, ఆ తరువాత జరిగిన ప్రతి ఎన్నికల్లోను తమను గెలిపిస్తూనే ఉన్నారని సంతోషం వ్యక్తంచేశారు. అందుకే విశాఖ గర్వపడేలా పరిశ్రమలను తెస్తున్నామన్నారు. గూగుల్, రిలయన్స్ డేటా సెంటర్, గ్రీన్ ఎనర్జీ, ఐటీ పరిశ్రమలు...ఇలా అనేకం రప్పిస్తున్నామని, దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం విశాఖేనన్నారు. టూరిజం, టెక్నాలజీ, పోర్టు, ఎయిర్‌పోర్టులతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. భోగాపురం విమానాశ్రయంతో ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు తెచ్చామని, విశాఖకు కొద్దిగా దూరంగా ఉన్నా గేమ్ ఛేంజర్ అవుతుందన్నారు. ఈ అభివృద్ధిలో ప్రతి కుటుంబం భాగస్వామి కావాలని, అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. **పచ్చదనం పెంచాలి** విశాఖ చాలా పరిశుభ్రమైన నగరమని, నగరంలో పచ్చదనం కూడా పెంచాలని ముఖ్యమంత్రి అన్నారు. తిరుపతిలో 89.4 శాతం పచ్చదనం ఉందని, విశాఖ ఆ స్థాయికి చేరుకోవాలన్నారు. నెట్ జీరో ఫాలో కావాలని, ప్రతి ఇంటిపై సోలార్ ప్యానళ్లు పెట్టుకుంటే కరెంటు బిల్లు కట్టాల్సిన అవసరం ఉండదన్నారు. అదే విద్యుత్‌తో వంట చేసుకోవచ్చునని, గ్యాస్ పైపులైన్లు కూడా వేస్తామని, తక్కువ ధరకు గ్యాస్ వస్తుందన్నారు. అలా చేస్తే పేదలకు ప్రభుత్వం ఏడాది ఇచ్చే మూడు సిలిండర్ల డబ్బులు మిగులుతాయన్నారు.

# యూపీఐపై చార్జీల కత్తి

(మొదటి పేజీ తరువాయి)

అన్నదే ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది. కేంద్రం తాజా నిర్ణయంపై ఆర్థిక నిపుణులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. **'నాలుగు శాతమే' అంటూ ప్రభావాన్ని తగ్గించి చూపే ప్రయత్నం** రూ.2,000లోపు లావాదేవీలు 96 శాతం ఉన్నాయని, కేవలం 4 శాతం వ్యాపారి లావాదేవీలకే ఎండీఆర్ వర్తిస్తుందని ఎన్‌పీసీఐ వివరణ ఇచ్చింది. అయితే లావాదేవీల సంఖ్యను మాత్రమే చూపిస్తూ సమస్యను చిన్నదిగా చూపడం సరైన విధానం కాదని ఆర్థిక నిపుణులు అంటున్నారు. మొత్తం వ్యాపారి లావాదేవీల విలువలో 67 శాతం రూ.2,000కు మించిన లావాదేవీల నుంచే వస్తున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. వైద్య ఖర్చులు, పాఠశాల ఫీజులు, ఇంటి అద్దెలు, నెలవారీ సరుకులు, మొబైల్ ఫోన్ కొనుగోళ్లు వంటి సాధారణ అవసరాల్లోనూ రూ.2,000కు మించిన చెల్లింపులు ఉంటాయి. అందువల్ల ఎండీఆర్ ప్రభావం కొద్దిమంది సంపన్నులకు మాత్రమే పరిమితమవుతుందని చెప్పడం వాస్తవ పరిస్థితిని పూర్తిగా ప్రతిబింబించదని వారు చెప్తున్నారు. **వ్యాపారుల ఖర్చులు.. ప్రజలపై పరోక్ష భారం** ఎండీఆర్ ఛార్జీలను వినియోగదారులపై మోపకూడదని ప్రభుత్వం చెప్తోంది. అయితే వ్యాపారుల ఖర్చులు పెరిగినప్పుడు వాటిని ఇతర మార్గాల్లో భర్తీ చేసే అవకాశాన్ని పూర్తిగా కొట్టిపారేయలేం. ఇప్పటికే వివిధ డిజిటల్ సేవల్లో కన్వీనియెన్స్ ఫీజులు, ప్లాట్‌ఫామ్ ఫీజులు, ఇతర రుసుముల పేరుతో వినియోగదారులపై ఖర్చులు పెరుగుతున్నాయి. యూపీఐ లావాదేవీలకు సంబంధించిన ఖర్చులు పరోక్షంగా వినియోగదారులకు చేరకుండా పటిష్ఠమైన నియంత్రణ వ్యవస్థ ఉందా? అన్నదే కీలకంగా మారింది. ప్రజలకు అందుబాటులో ఉన్న డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చే ముందు, దాని ప్రభావాలపై ప్రభుత్వం సమగ్రంగా వివరాలు వెల్లడించాలని మేధావులు సూచిస్తున్నారు.

# రష్యాపై కఠిన ఆంక్షల బిల్లుపై ట్రంప్ సంతకం

(మొదటి పేజీ తరువాయి)

ఈ చట్టాన్ని అమలు చేసే విషయంలో ట్రంప్ యంత్రాంగానికి విస్తృతమైన అధికారాలు లభించాయి. దీంతో భారత్, చైనా దేశాలు తీవ్రమైన అమెరికా సుంకాల ముప్పును ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈ నూతన చట్టం ప్రకారం.. రష్యా నుంచి అత్యధికంగా ముడిచమురు లేదా గ్యాస్ దిగుమతి చేసుకునే టాప్-5 దేశాల నుంచి అమెరికాలోకి దిగుమతయ్యే వస్తువులపై 30 రోజుల్లోపు 100 శాతం వరకు టారిఫ్‌లు విధించడానికి వీలుంటుంది. అదే విధంగా ఈ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత కొత్తగా రష్యా ఇంధనాన్ని కొనుగోలు చేసే దేశాలు లేదా రష్యా ఆంక్షల నుంచి తప్పించుకోవడానికి సహకరిస్తున్న టాప్-5 దేశాలను కూడా ఈ నిబంధన వర్తింపజేయనున్నారు. భారత్, చైనా దేశాలు రష్యన్ ఆయిల్‌ను కొనుగోలు చేస్తున్న ప్రధాన దేశాల జాబితాలో ఉన్నప్పటికీ ఈ బిల్లులో నిర్దిష్ట దేశాల పేర్లను స్పష్టంగా పేర్కొనలేదు. అలాగే టాప్-5 జాబితాను ఏ ప్రాతిపదికన లెక్కిస్తారనే దానిపై కూడా స్పష్టత లేదు. దీనివల్ల ఏ దేశాలపై సుంకాలు విధించాలనే అంశంపై ట్రంప్ యంత్రాంగానికి పూర్తి విచక్షణాధికారం లభించింది. నవంబర్‌లో మధ్యకాలిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వినియోగదారులపై భారం పడకుండా, ఇంధన ధరలు పెరగకుండా ట్రంప్ ఈ నిర్ణయం అమలులో కొంత సమయం తీసుకోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. గత 40 ఏళ్లలో కార్యనిర్వాహక శాఖకు కాంగ్రెస్ కొత్త టారిఫ్ అధికారులను కట్టబెట్టడం ఇదే మొదటిసారని వైట్‌హౌస్ లెజిస్లేటివ్ డైరెక్టర్ జేమ్స్ బ్రైడ్ తెలిపారు. కాగా ఏ దేశాలను లక్ష్యంగా చేసుకుంటారనే దానిపై స్పష్టత లేకపోవడం పట్ల ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత్, బ్రెజిల్, జపాన్, యూరోపియన్ యూనియన్ దేశాల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు నేషనల్ ఫారిన్ ట్రేడ్ కౌన్సిల్ ఉపాధ్యక్షురాలు జెనెట్ చు తెలిపారు. కొత్త టారిఫ్‌లు తమ ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం చూపుతాయని భారత్ ఇప్పటికే హెచ్చరించగా, అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధంగా అమెరికా అనుసరిస్తున్న ఏకపక్ష విధానాలను చైనా తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ బిల్లులోని నిబంధనలు అస్పష్టంగా ఉన్నాయని, అధ్యక్షుడు తన విచక్షణాధికారాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని కొందరు న్యాయ నిపుణులు విమర్శిస్తున్నారు.

# జీవీఎంసీ ఎన్నికలు అత్యంత కీలకం

**విశాఖపట్నం,మన జనప్రగతి సెప్టెంబర్ 19:** జీవీఎంసీ ఎన్నికలు అత్యంత కీలకమైనవని, అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకొనే అభ్యర్థులను ఎంపిక చేస్తామని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) అధ్యక్షుడు, పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. అక్కయ్యపాలెంలోని సాగరమాల కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ శనివారం నుంచి మళ్లీ పూర్తిగా విధులకు హాజరవుతున్నారని చెప్పారు. ఆయన మాటే అందరికీ శిరోధార్యమని, ఆయన చూపిన మార్గంలోనే నడవాలని సూచించారు. సోషల్ మీడియాలో అపోహలకు తావిచ్చేలా ఎటువంటి పోస్టులు పెట్టవద్దని సూచించారు. జీవీఎంసీ ఎన్నికల్లో బలాబలాలు అంచనా వేసుకొని, ఆపై రంగంలో దిగి 100 శాతం స్ట్రైక్ రేటు సాధించాలని ఉద్బోధించారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణ జరగకుండా ఆపింది పవన్‌కల్యాణేనని, నాడు అధికారంలో లేకపోయినా ఢిల్లీలో హోం మంత్రి అమిత్‌షాను కలిసి పరిస్థితి వివరించారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సిద్ధాంతాలు, విధానాలు 50 శాతం ఓట్లు తెస్తే, మిగిలిన 50 శాతం ఓట్లు అభ్యర్థి వ్యక్తిగత ఇమేజ్‌పై ఆధారపడి ఉంటాయన్నారు. అన్నీ బేరీజు వేసి



అభ్యర్థులను ప్రకటిస్తామని, ఆ తరువాత అంతా కలిసి పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. అంతా గోవిందమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. నోవాటెల్ హోటల్‌లో పవన్‌కల్యాణ్‌ను పోలీసులు నిర్బంధిస్తే ఆమె అర్ధరాత్రి చంటిబిడ్డతో కలిసి రోడ్డుపై ధర్నా చేశారని, అటువంటి పోరాట పటిమ ఉండాలన్నారు. ఇప్పటివరకూ ఎవరికీ ఏ సీట్లు ఖరారు కాలేదని, సోషల్ మీడియాలో పోస్టులు నమ్మవద్దని హెచ్చరించారు. పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అధ్యక్షత వహించగా, విశాఖ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు లోకం మాధవి, నిమ్మక జయకృష్ణ, ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ చైర్మన్ టి.శివశంకర్, ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జి ఉషాకిరణ్, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# వరంగల్ విమానాశ్రయానికి పేరును సూచించండి :సీఎం

**హైదరాబాద్,మన జనప్రగతి సెప్టెంబర్ 19:**
ప్రజలు సుదీర్ఘకాలంగా ఎదురు చూసిన కల సాకారం కాబోతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రపంచస్థాయి ప్రమా ణాలతో కూడిన వరంగల్ ఎయిర్ పోర్టులో విమానాలు ఎగరబోతున్నాయని తెలిపారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ దీర్ఘకాలంగా పెండింగ్ కలను నెరవేర్చలేదని తెలిపారు. దానికి బదులుగా ఆ పార్టీ నాయకులు విలాసవంతమైన ఫాంహౌస్‌లు, వారి కుటుంబ ఇష్టాలను తీర్చుకోవడంలోనే శ్రద్ధ చూపించారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో కల నిజం కాబోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మామునూరు ఎయిర్ పోర్ట్ భూసే కరణ కోసం రూ.295 కోట్లు కేటాయించిందని గుర్తుచేశారు. అవసరమైన భూమిని పూర్తిగా సేకరించి ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించినట్లు తెలిపారు.అది ఒక విమానా శ్రయం మాత్రమే కాదనీ, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు, పెట్టుబడులకు ప్రవేశ ద్వారమని ముఖ్యమంత్రి అభివర్ణించారు. మామునూరు ఎయిర్ పోర్ట్ నుంచి విమానాలు గాలిలో ఎగరడం అంటే అది అభివృద్ధి చెందుతున్న, అనుసంధానమవుతున్న తెలంగాణకు సంకేతమని తెలిపారు. వరంగల్ లో రాబోయే నూతన విమానాశ్రయానికి పేరు పెట్టేందుకు సూచనలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు.

# 50 ఏళ్లు నిండిన అర్హులైన నేతన్నలకు పెన్షన్లు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో 84 వేలకుపైగా చేనేతలకు పెన్షన్లు అందుతున్నాయని వెల్లడించారు.
దరఖాస్తుల పరిశీలన పేరుతో కొందరు ఉద్యోగులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు అందాయని మంత్రి సవిత తెలిపారు. అర్హత ఉన్న ప్రతి నేతన్నకూ పెన్షన్ అందుతుందని, ఇందుకోసం ఎవరూ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో దరఖాస్తుదారుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై డీవో రమణారెడ్డి, ఏడీవో శీనా నాయక్ పై చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు వారిపై సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.


# విశాఖకు తాగునీటి కొరత రాకుండా సమగ్ర ప్రణాళిక

**విశాఖపట్నం మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో విశాఖపట్నం నగరానికి తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు కొరత లేకుండా చర్యలు చేపడుతున్నట్లు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన సమీక్షలో నీటి వనరులు, నిల్వలు, ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించినట్లు చెప్పారు.ఏలేరు నుంచి కణితి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు ప్రస్తుతం వస్తున్న 300 క్యూసెక్కుల నీటిని 350 క్యూసెక్కులకు పెంచే అవకాశాలను పరిశీలించాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఏలేరు డెడ్ స్టోరేజీ నీటిని వినియోగించుకునేందుకు మోటార్లు, పంపులను సిద్ధం చేయాలని సూచించినట్లు చెప్పారు.రైవాడ రిజర్వాయర్‌లో నీటి నిల్వలు తగ్గిన నేపథ్యంలో పోలవరం ఎడమ ప్రధాన కాలువ నుంచి నీటిని లిఫ్ట్ చేసే అవకాశాలను పరిశీలించాలని ఆదేశించినట్లు తెలిపారు. మేఘాద్రిగెడ్డకు 100 క్యూసెక్కుల నీరు అందించే 10.5 కిలోమీటర్ల పైప్‌లైన్‌లో 9 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని సీఎం సూచించినట్లు చెప్పారు.తాటిపూడి నీటిని తాగునీరు, సాగునీటి అవసరాలకు సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు సూచించినట్లు మంత్రి తెలిపారు. భవిష్యత్తులో విశాఖ నీటి అవసరాలకు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాజెక్టుల ద్వారా దీర్ఘకాలిక పరిష్కారం కోసం చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.సెప్టెంబర్ 23న విశాఖ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇరిగేషన్, పురపాలక శాఖ అధికారులతో మరోసారి సమావేశం నిర్వహించి శాశ్వత తాగునీటి పరిష్కారంపై చర్చించనున్నట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

# సాంస్కృతిక పునరుజ్జీవనానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** రాష్ట్రంలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. విజయవాడ కలెక్టరేట్‌లో శనివారం మహాకవి, పద్మభూషణ్ బోయి భీమన్న జయంతి వేడుకలు నిర్వహించారు. మంత్రి దుర్గేష్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ముఖ్య అతిథులుగా పాల్గొని భీమన్న చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రముఖ రచయిత భూసురపల్లి వెంకటేశ్వర్లుకు బోయి భీమన్న అవార్డు-2026'ను ప్రదానం చేశారు. జ్ఞాపిక, శాలువాతో పాటు రూ.2 లక్షల నగదు పారితోషికాన్ని మంత్రి అందజేశారు.భీమన్న రచనలు సమాజంలో చైతన్యం కలిగించాయని మంత్రి తెలిపారు. ఆయన సాహిత్యాన్ని నేటి తరానికి అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణలో ఉన్న బోయి భీమన్న కళాపీఠాన్ని రాజమహేంద్రవరంలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి తరలించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అర్హులైన కళాకారులకు త్వరలో సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులు అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో బోయి భీమన్న సతీమణి హైమావతి, నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, అధికార భాషా సంఘం అధ్యక్షుడు పూల త్రివిక్రమరావు, సాంస్కృతిక సృజనాత్మక సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి, రచయితలు, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

# త్వరలో భారత్ నుంచే ప్రపంచ స్థాయి సంస్థలు



**న్యూఢిల్లీ : మన జనప్రగతి సెప్టెంబర్ 19:** భారత యువత ఆధారిత స్టార్టప్‌లు భవిష్యత్తులో దేశం నుంచే క్వాల్‌కామ్, ఇంటెల్ వంటి ప్రపంచస్థాయి సంస్థలను నిర్మిస్తాయని కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. భారత్‌లో ఐదు సెమీకండక్టర్ యూనిట్లు ఇప్పటికే వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించాయని, అంతర్జాతీయ సంస్థలు కొత్త పెట్టుబడులకు సిద్ధమవుతున్నాయని తెలిపారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వైష్ణవ్ మాట్లాడుతూ.. భారత్ సెమీకండక్టర్ వ్యూహంపై తొలినాళ్లలో వ్యక్తమైన సందేహాలు ఇప్పుడు క్రమంగా తొలగిపోయి, దేశంపై ప్రపంచవ్యాప్తంగా విశ్వాసం పెరుగుతోందన్నారు.నిర్మాణ దశ నుంచి పైలట్ ఉత్పత్తి, అక్కడి నుంచి పూర్తిస్థాయి వాణిజ్య ఉత్పత్తి వరకు ప్రాజెక్టులు పురోగమించడం దీనికి నిదర్శనమని చెప్పారు. ఓ కంపెనీ బోర్డు.. భారత్‌లో తమ బృందం అమలు చేయగలిగినంత మేర పెట్టుబడికి ఆమోదం తెలిపిందని ఓ సీఈఓ తనతో చెప్పినట్లు వైష్ణవ్ తెలిపారు. అయితే ఇది కేవలం తొలి అడుగు మాత్రమేనని, సెమీకండక్టర్ రంగం అత్యంత సంక్లిష్టమైనదైనందున దీర్ఘకాలిక పట్టుదల, సహనం, నిరంతర పర్యవేక్షణ అవసరమని స్పష్టం చేశారు. తమ డిజైన్ సామర్థ్యాలను నిరూపించడం ద్వారా భారతీయ సరఫరా వ్యవస్థలను ఉపయోగించుకునేలా తయారీదారులను ఆకట్టుకోవాలని కోరారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
20 - 09 - 2026

# పెన్షనర్ల సేవకు గౌరవం.. నాంపల్లిలో ఆకట్టుకుంటున్న 'పెన్షనర్ వినాయకుడు'!



**హైదరాబాద్, మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** ఉద్యోగుల జీవితకాల సేవకు గౌరవం, పదవీ విరమణ అనంతరం పెన్షన్ ద్వారా లభించే ఆర్థిక భద్రత, ఆత్మగౌరవంతో కూడిన జీవనానికి ప్రతీకగా హైదరాబాద్‌లో కొలువుదీరిన 'పెన్షనర్ వినాయకుడు' అందరినీ విశేషంగా ఆకట్టుకుంటున్నాడు. నాంపల్లిలోని పెన్షన్ పేమెంట్ ఆఫీస్ (పీపీఓ) ప్రాంగణంలో జాయింట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఈ వినూత్న వినాయక మండపాన్ని ఏర్పాటు చేశారు. **ఆకట్టుకుంటున్న వినూత్న** థీమ్: సంప్రదాయ భక్తి భావానికి ఆధునిక సామాజిక స్పృహను జోడిస్తూ నిర్వాహకులు ఈ థీమ్‌ను తీర్చిదిద్దారు. 'సేవ పదవీ విరమణ పెన్షన్ భద్రత గౌరవప్రదమైన జీవితం' అనే అర్థవంతమైన నినాదాన్ని ప్రతిబింబించేలా ఈ మండప అలంకరణ సాగింది. జీవితాంతం ప్రజా సేవలో తరించి పదవీ విరమణ పొందిన పెన్షనర్ల శ్రమను, వారి ఆత్మగౌరవాన్ని గౌరవిస్తూ నివాళిగా ఈ విగ్రహాన్ని, సెట్టింగ్‌ను రూపొందించారు. విఘ్నాలను తొలగించే గణనాథుడు ప్రతి పెన్షనర్‌కు ఆయురారోగ్యాలు, మానసిక ప్రశాంతత, ఆర్థిక సుస్థిరత ప్రసాదించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగులకే కాక, సామాన్య భక్తులకు సైతం విశేషంగా నచ్చిన ఈ 'పెన్షనర్ వినాయకుడి'ని దర్శించుకునేందుకు నగరవాసులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

# శ్రీ రంగనాథ స్వామి ఆలయాన్ని పరిశీలించిన వాస్తు నిపుణుడు



**పులివెందుల, మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** కడప జిల్లా పులివెందుల పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి దేవస్థానాన్ని ప్రముఖ వాస్తు శాస్త్ర నిపుణులు, స్థపతి నందకిషోర్ రెడ్డి పరిశీలించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు పూజారులు, పాలక మండలి సభ్యులు మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు నందకిషోర్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ పులివెందులలో పురాతన శ్రీ రంగనాథ స్వామి ఆలయం ఉండటం పట్టణ ప్రజలకు ప్రత్యేక అవకాశమన్నారు. భక్తులు ప్రతిరోజూ ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకోవాలని సూచించారు. దేశంలోని ప్రముఖ రంగనాథ స్వామి ఆలయాలను దర్శించేందుకు భక్తులు దూర ప్రాంతాలకు వెళ్తున్నారని, పులివెందులలోనే ఇలాంటి ఆలయం ఉండటం విశేషమని పేర్కొన్నారు.ప్రతి శుక్రవారం తులసి పూజ నిర్వహిస్తూ వరుసగా ఆరు శుక్రవారాలు పూజలు చేస్తే ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయనే విశ్వాసం భక్తుల్లో ఉందన్నారు. ఆలయానికి పూర్వ వైభవం తీసుకురావాలనే ఉద్దేశంతో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తనను ఆలయ పరిశీలనకు పంపించారని తెలిపారు.ఆలయ పరిసరాలను పరిశీలించిన అనంతరం ఇక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా ఉందని, భక్తులు ప్రశాంతంగా స్వామివారిని స్మరించుకోవడంతో పాటు యాగాలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉందని నందకిషోర్ రెడ్డి తెలిపారు.

# కర్నూలు నగరంలోని బి క్యాంప్ లో ఉన్న 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** బి క్యాంప్ లో ఉన్న 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో విద్యుత్ సరఫరా, పంపిణీ వ్యవస్థ, తదితర అంశాలను విద్యుత్ శాఖ అధికారులు కలెక్టర్ కు ప్రాక్టికల్‌గా వివరించారు. సంబంధిత సబ్‌స్టేషన్ నుంచి అరోరా నగర్, మిలటరీ కాలనీ, బి-క్యాంప్, సి-క్యాంప్, గాయత్రీ ఎస్టేట్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా జరుగుతుందని, సబ్‌స్టేషన్‌లో విజ్ఞాన మందిరం, హౌసింగ్ బోర్డు, అరోరా నగర్ తదితర ప్రాంతాలకు సంబంధించిన 11 కేవీ ఫీడర్లు ఉన్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. 220 కేవీ నుంచి 33 కేవీకి, అనంతరం 33 కేవీ నుంచి 11 కేవీకి, చివరగా స్థానిక డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా 11 కేవీని 440 వోల్టులకు తగ్గించి వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేసే విధానాన్ని సబ్‌స్టేషన్‌లోని పరికరాలను చూపిస్తూ విద్యుత్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ప్రజలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్దికోసం మా కుటుంబాన్ని లాగొద్దు



**పులివెందుల టౌన్ మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** రాజకీయ లబ్ధి కసం మా కుటుంబాన్ని లాగొద్దని టిడిపి పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి కి పక్కిరారెడ్డి భార్య శశి పేర్కొన్నారు. శనివారం పులివెందుల వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూబండీ రాఘవరెడ్డి, బండీ వెంగల్ రెడ్డి ఇద్దరు మాకు అన్నదమ్ములు అని, నా భర్తకు మానసికంగా ఆరోగ్యం బాగోలేక అనంతపురంలో ట్రీట్మెంట్ తీసుకుంటూ2021 లో మా భర్త మిస్సింగ్ అయ్యారని తెలిపారు.గుర్తు తెలియని వ్యక్తి శవం దొరకడంతో డీఎన్ఏ టెస్టు చేయించగా ఆ మృతదేహము నా భర్తది కాదని నిర్ధారణ అయింది అన్నారు. రాఘవరెడ్డి , వెంగల్ రెడ్డి తోట వద్ద గొడవపడ్డారని బీటెక్ రవి ఆరోపించడం లో వాస్తవం లేదన్నారు. రాఘవరెడ్డి తోట వద్ద మాకు ఎలాంటి భూమి లేదని తెలిపారు. నా భర్త మిస్సింగ్ పై ఎవరి మీద అనుమానం లేదని ఆమె అన్నారు. శశి కుటుంబ సభ్యులు నాగేశ్వరి, నాగేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# పిఎం సూర్యఘర్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్‌ల ఏర్పాటు: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 19:-**పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ ల ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.శనివారం కల్లూరు మండలం ఏ.గోకులపాడు గ్రామంలోని శిరోమణి ఇంటి పై పీఎం సూర్యఘర్ పథక యుఎల్ఎ మోడల్ కింద, శ్రీనివాస్ రెడ్డి ఇంటి కాపెక్స్ మోడల్ కింద ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్ టాప్ ను పరిశీలించి, లబ్దిదారులతో కలెక్టర్ మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులకు 23077 యుఎల్‌ఏ మోడల్ సోలార్ రూఫ్ టాప్ లు ఉచితంగా ఏర్పాటు చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో 17331 రూఫ్ టాప్ లను ఏర్పాటు చేసి 75 శాతం లక్ష్యాన్ని సాధించామని, మిగిలిన 25 శాతం లక్ష్యం కూడా త్వరితగతిన సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఈ వ్యయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో భరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.అలాగే కాపెక్స్ మోడల్ కింద సోలార్ రూఫ్ టాప్ ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గరిష్టంగా ₹78,వేలు వరకు సబ్సిడీని అందిస్తోందని, జిల్లాలో ఈ మోడల్ కింద 4300 సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో 3869 మంది లబ్ధిదారులకు రూ.29 కోట్లు సబ్సిడీ అందించినట్లు కలెక్టర్ తెలిపారు. దశల వారీగా లబ్ధిదారులందరికీ సబ్సిడీ మొత్తం అందుతుందని కలెక్టర్ తెలిపారు.లబ్ధిదారు శిరోమణి ఇంటి పై పీఎం సూర్యఘర్ పథకం యు.ఎల్.ఏ మోడల్ కింద ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్ టాప్ ను కలెక్టర్ పరిశీలిస్తూ. ఈ గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఏర్పాటు చేశారని అధికారులను ఆరా తీశారు. 87 రూఫ్ టాప్ లను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. ఇంకా సౌర ప్యానెల్స్ ఏర్పాటుకు అనువైన ఇళ్లను గుర్తించి, ఏర్పాటు చేయాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుతో అధిక విద్యుత్ బిల్లులు వస్తున్న కుటుంబాలకు విద్యుత్ బిల్లు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.. ఈ విధంగా కలుగుతున్న లబ్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పించి ఎక్కువ మంది సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

# జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకొని వారికి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ. సిరి తెలిపారు.శనివారం కలెక్టరేట్ ఛాంబర్ లో నైపుణ్యం అభివృద్ధి మరియు శిక్షణ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఉద్యోగ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ.సిరిగారు, ఆలూరు టీడీపీ ఇంచార్జి వైకుంటం జ్యోతి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి మరియు శిక్షణ శాఖ వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాలో భాగంగా వివిధ రకాలైన 28 ప్రైవేటు కంపెనీలలో ఉన్న 1450 ఖాళీలను భర్తీ నిమిత్తం ఆలూరు బి.జె.ఆర్ హై స్కూల్ లో ఈనెల 24వ తేది, ఉ.9:30 గం.ల నుండి సా.4గం.ల వరకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. సదరు జాబ్ మేళా లో పాల్గొనాలనుకునే యువతీ, యువకులు 18 సం.ల నుండి 35 సం.ల లోపు ఉండడంతో పాటు పదవ తరగతి నుండి డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా, పిజి చదివిన వారు జాబ్ మేళాలో పాల్గొని ఉపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు. అందుకు గాను ముందుగా Nai punyam.ap.gov.in లింక్ లో సదరు వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.జిల్లా ఉపాధి అధికారిణి దీప్తి మాట్లాడుతూ జాబ్ మేళాను యువత పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు.జాబ్ మేళాలకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న కింద కనబరిచిన నంబర్లకు సంప్రదించగలరని తెలిపారు. 9603303354, 9346243624 కార్యక్రమంలో ఉపాధి కల్పన అధికారి దీప్తి మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆనంద్ రాజ్ కుమార్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిచెన్ వ్యవస్థ దేశానికే స్ఫూర్తిదాయకం

## ఎన్ఐసీడీసీ సీఈఓ, ఎండీ రజత్ కుమార్ సైనీ ప్రశంసలు

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన పోషకాహారం అందిస్తున్న జిల్లా కలెక్టర్ కు ప్రశంసలు



**కడప,మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** విద్యార్థులకు నాణ్యమైన, శుచికరమైన, పోషకాహారాన్ని అందించేందుకు కడప జిల్లా యంత్రాంగం అమలు చేస్తున్న స్మార్ట్ కిచెన్ విధానం దేశానికే స్ఫూర్తిదాయకంగా ఉందని నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఐసీడీసీ) సీఈఓ, ఎండీ రజత్ కుమార్ సైనీ ప్రశంసించారు. శనివారం వల్లూరు మండలం గంగాయపల్లె పీఎం శ్రీ ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న స్మార్ట్ కిచెన్‌ను రజత్ కుమార్ సైనీ, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి లతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో వారి వెంట జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, సబ్ కలెక్టర్ భావన పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్మార్ట్ కిచెన్‌లో ఆహార పదార్థాల నిల్వ, వంట తయారీ విధానం, పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు, విద్యార్థులకు భోజనం సరఫరా తదితర అంశాలను ఆయన పరిశీలించారు. అనంతరం స్మార్ట్ కిచెన్ నుంచి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని రజత్ కుమార్ సైనీ స్వయంగా రుచిచూశారు. భోజనం చాలా రుచికరంగా ఉందని, నాణ్యమైన వస్తువులను ఉపయోగించి ఆహారాన్ని తయారు చేయడం గర్వించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు రుచితో పాటు ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు అందేలా భోజనం సిద్ధం చేయడం అభినందనీయమన్నారు.స్మార్ట్ కిచెన్ నిర్వహణ విధానం ఎంతో ఆకట్టుకునేలా ఉందని ఆయన పేర్కొంటూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించేందుకు ఇలాంటి వినూత్న విధానాన్ని అమలు చేయడం మంచి పరిణామమన్నారు. వినూత్న ఆలోచనలతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన పోషకాహారం అందిస్తున్న జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరిని ఆయన అభినందించారు. ఆహార తయారీ నుంచి విద్యార్థులకు అందించే వరకు పరిశుభ్రత, నాణ్యత, సమయపాలనకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వేడి, పరిశుభ్రమైన, నాణ్యమైన పోషకాహార మధ్యాహ్న భోజనం అందించడంతో పాటు, భోజన సమయాన్ని విద్యార్థుల్లో మంచి అలవాట్లను పెంపొందించే అభ్యాస ప్రక్రియగా మార్చేందుకు ఏఎన్‌టీఎస్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.చేతులు శుభ్రం చేసుకోవడం, క్రమపద్ధతిలో భోజనం చేయడం, ఆహారాన్ని వృథా చేయకుండా చూడటం, భోజనం అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అలవాట్లను విద్యార్థుల్లో పెంపొందిస్తున్నామని వివరించారు.స్మార్ట్ కిచెన్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు ఆహార తయారీ, సరఫరా ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని, విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో మురళి, స్మార్ట్ కిచెన్స్ జిల్లా నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశా కార్మికులపై యాప్‌ల పని భారం

## లెప్రసీ సర్వేల పేరుతో వేధింపులు ఆపాలి: సీఐటీయూ ఎం. రవిచంద్ర

**పత్తికొండ మన జనప్రగతి సెప్టెంబర్ 19 :-** పుచ్చకాయలమాడ, ఆశా కార్మికులపై యాప్‌ల పేరుతో అదనపు పని భారం మోపడంతో పాటు, లెప్రసీ సర్వేల పేరుతో పై అధికారులు వేధింపులు చేయడం ఆపాలని సీఐటీయూ పత్తికొండ మండల ప్రధాన కార్యదర్శి ఎం. రవిచంద్ర డిమాండ్ చేశారు. లెప్రసీ సర్వే యాప్‌ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆశా కార్మిక సంఘం ఆధ్వర్యంలో పుచ్చకాయలమాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసి అనంతరం మెడికల్ ఆఫీసర్, పీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ రాఘవ నాయుడుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, చిన్నారులకు ఆరోగ్య సేవలు అందించడంలో ఆశా కార్మికులు కీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. అయితే ప్రభుత్వం వరుసగా కొత్త యాప్‌లు తీసుకువచ్చి, ప్రజలకు వైద్య సేవలు అందించడంకంటే గణాంకాల నమోదు, ఆన్‌లైన్ వివరాల సేకరణకే ఎక్కువ సమయం కేటాయించే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇప్పటికే చాలీచాలని పారితోషికంతో పనిచేస్తున్న ఆశా కార్మికులపై అదనపు యాప్‌ల పని భారం మోపడం సరికాదని అన్నారు. లెప్రసీ సర్వేలను ఆశా కార్మికులపై కాకుండా ప్రత్యేక సిబ్బంది లేదా స్వచ్ఛంద సంస్థల ద్వారా నిర్వహించి, ప్రభుత్వ గణాంకాలను సేకరించాలని డిమాండ్ చేశారు.ఆశా కార్మికులపై పనిభారం తగ్గించకపోతే రాబోయే రోజుల్లో యాప్‌ల పనిభారంపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రవిచంద్ర హెచ్చరించారు. ఆశా కార్మికుల హక్కులను కాపాడడంతో పాటు గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమానికి ఆశా కార్మిక సంఘం మండల కార్యదర్శి పావని అధ్యక్షత వహించారు. జిల్లా ఆఫీస్ బేరర్ ఈశ్వరమ్మ, మండల అధ్యక్షురాలు స్వాతి, ఉపాధ్యక్షురాలు రాములమ్మ, రేవతి, వి. అనిత, సి. రాధా, పి. మునిలక్ష్మి, ఎస్. నారాయణమ్మ, బి. వెంకటేశ్వరమ్మ, నీలమ్మ, ఎస్. హుస్సన్‌బీ, కె.హెచ్.యు. సైన్‌బీ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో మృతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ కుటుంబానికి రూ.2.5 లక్షల సాయం



**కడప, టౌన్ మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ బి. మహేశ్వరరెడ్డి (పిసి-422) కుటుంబానికి జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ రూ.2.5 లక్షల ఆర్థిక సాయం అందించారు. పోలీసు సంక్షేమంలో భాగంగా పోలీసు వితరణ నిధి నుంచి ఈ మొత్తాన్ని మంజూరు చేశారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో మహేశ్వరరెడ్డి భార్య బి. మణికి ఎస్పీ ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అంకితభావంతో విధులు నిర్వహించిన సిబ్బంది మృతి బాధాకరమని పేర్కొన్న ఎస్పీ, కుటుంబానికి పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు, ఏఓ నిజాముద్దీన్, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ పాల్గొన్నారు.

## పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం



**కడప, మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని శనివారం కడప జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయం పరిసరాలను శుభ్రం చేశారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని, స్వచ్ఛమైన వాతావరణం కోసం నిరంతరం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో ఆర్ఐ టైటస్, ఆర్ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిఆర్ఓ చేతుల మీదుగా సర్టిఫికెట్ అండ్ అవార్డ్స్ అందుకున్న శ్రీవారి సేవకులు



**అనంతపురం మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** పట్టణంలో నిత్యం పలు సేవా కార్యక్రమాలు లో భాగంగా ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం 8 సంవత్సరాలుగా నిర్విరామంగా జరుపుకున్న విషయం తెలిసిందే. ఇది క్రమంలో హ్యూమన్ రైట్స్ వారు శ్రీవారి సేవలను గుర్తించి 25 మందికి సర్టిఫికెట్లు అవార్డులు పంపించడం జరిగింది. కలెక్టరేట్ ప్రాంగణంలో గల డిఆర్ఓ ఛాంబర్ లో డిఆర్ఓ చేతుల మీదుగా ప్రతి ఒక్కరు సర్టిఫికెట్లు అందుకోవడం జరిగింది. డిఆర్ఓ మాట్లాడుతూ మునుముందు శ్రీవారి సేవలతో మంచి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ రాము మాట్లాడుతూ మాకు అవకాశం కల్పించిన హ్యూమన్ రైట్స్ కి డిఆర్ఓ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకోడు చాలా సంతోషదాయకం. శ్రీవారి సేవకులు 25 మందికి ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు

## ఎగువపేట, దిగువపేటలో చెత్త నిల్వల తొలగింపు



**సిద్ధవటం, మన జనప్రగతి, సెప్టెంబర్ 19:-** మండల కేంద్రమైన సిద్ధవటంలోని ఎగువపేట, దిగువపేట ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్త నిల్వలను జేసీబీ యంత్రంతో తొలగింపు చర్యలు చేపట్టినట్లు డిప్యూటీ ఎంపీడీవో మెహతాబ్ యాస్మిన్ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా చెత్తను తొలగించి, ఆయా ప్రాంతాల్లో హరిత రాయబారుల ద్వారా బ్లీచింగ్ పిచికారీ చేయించినట్లు తెలిపారు. గ్రామంలోకి ప్రతిరోజూ వచ్చే గ్రీన్ అంబాసిడర్ వాహనాలకు ప్రజలు చెత్తను అందించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాకూబ్, ఏఎంసీ డైరెక్టర్ మహబూబ్ బాషా, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద్రా సాధనతోనే స్వర్ణాంధ్ర

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ జయకృష్ణ




**తిరుపతి మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. స్వచ్ఛత అనేది పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి ఒక్కరి బాధ్యతని ఆయన గుర్తు చేశారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం ఉదయం ఎన్జీవో కాలనీలోని మాల్వాడిగుండం కాలువను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కార్పొరేషన్ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు కలిసి శుభ్రం చేసి, మొక్కలు నాటారు. స్వచ్ఛత ఉన్న చోటే ఆరోగ్యం ఉంటుందని ఆరోగ్యం ఉన్న చోటే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. అభివృద్ధి సాధిస్తేనే సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువ నాయకులు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ల లక్ష్యమైన స్వర్ణాంధ్ర సాధ్యమని ఆయన చెప్పారు. మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, మన వీధిని, మన కాలనీని, మన నగరాన్ని కూడా అంతే బాధ్యతతో పరిశుభ్రంగా ప్రతి ఒక్కరూ ఉంచుకోవాలని ఆయన కోరారు. నగరపాలక సంస్థ కమిషనర్ జయకృష్ణ మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచి, సుందర నగరంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు ప్రజలు అందించాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరిశుభ్ర నగరంగా తిరుపతిని నిలపడంలో యువత కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. పరిసరాల పరిశుభ్రతకు కట్టుబడి ఉంటామని అందరి చేత కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, టీటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, ఇంచార్జి జె.బి. శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, మాజీ కార్పొరేటర్ అన్నా అనిత, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, ఎన్ సిసి కాడేట్లు తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**రాయచోటి మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** రాయచోటిలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు, రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ప్రజల సంఖ్య, ఆ రోజు పూర్తయిన రిజిస్ట్రేషన్లు, స్లాట్ బుకింగ్ వివరాలను సబ్‌రిజిస్ట్రార్‌ను అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.స్లాట్ బుక్ చేసుకుని కార్యాలయం వద్ద వేచి ఉన్న ప్రజలను జిల్లా కలెక్టర్ స్వయంగా కలిసి, వారి స్లాట్ సమయాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, కార్యాలయంలో అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు అందుతున్న తీరుపై వారి అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు.అనంతరం కార్యాలయంలోని వివిధ రికార్డులను పరిశీలించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పాటిస్తున్న విధానాలను తనిఖీ చేశారు. ఇప్పటివరకు పూర్తయిన రిజిస్ట్రేషన్ల వివరాలను పరిశీలించడంతో పాటు, రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న కొంతమంది వ్యక్తులతో ఫోన్‌లో మాట్లాడి కార్యాలయంలో సేవలు ఎలా అందుతున్నాయి, సిబ్బంది స్పందన ఏ విధంగా ఉంది, ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయనే అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, సకాలంలో అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కార్యాలయ నిర్వహణ, రికార్డుల భద్రత, ప్రజలకు అందించే సేవల విషయంలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో సబ్‌రిజిస్ట్రార్, రిజిస్ట్రేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరస్థలంలోనే శాస్త్రీయ ఆధారాల సేకరణకు మొబైల్ ఫోరెన్సిక్ యూనిట్




**కడప, టౌన్ మన జనప్రగతి సెప్టెంబర్ 19: -** నేర దర్యాప్తులో శాస్త్రీయ, సాంకేతిక ఆధారాల ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో వైఎస్సార్ కడప జిల్లాకు అత్యాధునిక సదుపాయాలతో కూడిన మొబైల్ ఫోరెన్సిక్ యూనిట్ వాహనం అందుబాటులోకి వచ్చింది. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ వాహనానికి పూజలు నిర్వహించి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వాహనంలో ఏర్పాటు చేసిన పరికరాలను ఎస్పీ పరిశీలించి, నేరస్థలంలో ఆధారాల సేకరణకు వాటి వినియోగం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఆంధ్రప్రదేశ్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ ద్వారా ఈ మొబైల్ ఫోరెన్సిక్ యూనిట్లను కేటాయించినట్లు తెలిపారు.వాహనంలో రక్తపు మరకల ప్రాథమిక పరీక్ష, డీఎన్ఏ నమూనాల సేకరణ, వేలిముద్రలు, మాదకద్రవ్యాలు, పేలుడు పదార్థాల స్క్రీనింగ్‌కు అవసరమైన కిట్లు ఉన్నాయి. ట్రేస్ ఎవిడెన్స్ గుర్తింపునకు స్టీరియో మైక్రోస్కోప్, నేరస్థల డాక్యుమెంటేషన్‌కు డీఎస్ఎల్ఆర్ కెమెరా, డిజిటల్ ఇన్వెస్టిగేషన్ కిట్, ఫోరెన్సిక్ ఇమేజర్, డిజిటల్ పరికరాల డేటా సేకరణ, ఇమేజింగ్ వంటి సదుపాయాలు కూడా ఉన్నాయి.నేరస్థలంలో ఆధారాల సేకరణలో ఆలస్యం జరగకుండా, అక్కడికక్కడే ఆధారాలను గుర్తించి సేకరించి భద్రపరచడం ద్వారా దర్యాప్తును మరింత పటిష్టం చేయడానికి ఈ వాహనం ఉపయోగపడుతుందని ఎస్పీ తెలిపారు. శాస్త్రీయ ఆధారాల ఆధారంగా కేసుల దర్యాప్తును బలోపేతం చేసి, న్యాయస్థానాల్లో నేర నిరూపణకు అవసరమైన ఆధారాలను సమర్థవంతంగా అందించేందుకు ఇది దోహదపడుతుందన్నారు.జిల్లాకు మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని కేటాయించినందుకు రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. ప్రకాష్ బాబు, డీఎస్పీలు ఎన్. సుధాకర్, జి. రాజేంద్ర ప్రసాద్, సీఐలు, ఆర్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కుమ్మరపల్లె చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

- పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా చర్యలు చేపట్టాలి




**రామాపురం మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** స్వర్ణాంధ్ర- స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రామాపురం మండలం కుమ్మరపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలో చెత్త సేకరణ, తరలింపు, వ్యర్థాల నిర్వహణ జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని తడి, పొడి చెత్తను వేరు చేస్తున్న విధానం, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, వర్మీ కంపోస్టింగ్ ప్రక్రియ ప్రారంభం, అందుకు చేపట్టిన చర్యలపై వివరాలు సేకరించారు. గ్రామపంచాయతీ పరిధిలోని హ్యాబిటేషన్ల సంఖ్య, ఆయా ప్రాంతాల్లో చెత్త సేకరణ జరుగుతున్న తీరును తెలుసుకున్నారు.గ్రీన్ అంబాసిడర్లు ప్రతిరోజూ నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సేవలు, ఇంటింటి చెత్త సేకరణలో వారి భాగస్వామ్యం, చెత్తను యార్డుకు తరలించే విధానం తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా క్రమం తప్పకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వ్యర్థాలను సాధ్యమైనంత వరకు మూలస్థాయిలోనే వేరు చేసి, పునర్వినియోగానికి అనువైన పదార్థాలను వేరు చేయడంతో పాటు, సేంద్రియ వ్యర్థాలతో వర్మీ కంపోస్టు తయారీకి చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. గ్రామపంచాయతీ పరిధిలో పరిశుభ్రమైన వాతావరణం, ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన పరిస్థితులు కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాషువా, తాసిల్దార్ , మండల స్థాయి సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

- విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్




**రామాపురం మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** రామాపురం మండలం కుమ్మరపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, మౌలిక వసతులు, డిజిటల్ విద్యా సదుపాయాల వినియోగాన్ని పరిశీలించారు.పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి విద్యా ప్రమాణాలను తెలుసుకున్నారు. గణితం, ఆంగ్లం సబ్జెక్టుల్లో విద్యార్థుల అవగాహనను పరీక్షించారు. గణిత సమస్యలను విద్యార్థులకు అందించి వాటిని ఏ విధంగా పరిష్కరిస్తున్నారో పరిశీలించారు. అదేవిధంగా ఆంగ్లంలో ఇచ్చిన వాక్యాలను వివిధ కాలాల్లోకి మార్చే విధానంపై విద్యార్థుల సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డును పరిశీలించిన కలెక్టర్, దాని ద్వారా విద్యార్థులకు బోధన జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. డిజిటల్ బోర్డు నిర్వహణ, వినియోగంపై ఉపాధ్యాయులకు ఉన్న అవగాహనను కూడా పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యాబోధనలో సమర్థవంతంగా వినియోగించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని సూచించారు.ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల పై మరింత దృష్టి సారించి వెనుకబడిన సబ్జెక్టుల్లో మెరుగుపడే విధంగా కృషి చేయాలని , ఈ విషయమై ఉపాధ్యాయులు అలసత్వం వహిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.పాఠశాల ప్రాంగణంలో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ పనులు, వాటి ప్రస్తుత పరిస్థితిపై వివరాలను సేకరించి సమగ్ర నివేదికను అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పదో తరగతి విద్యార్థులకు నిరంతరం అభ్యాసం కల్పిస్తూ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాషువా, తాసిల్దారు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం, హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష




**కడప, మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** మైనర్ బాలికపై అత్యాచారం చేసి, సజీవ దహనం చేసి హత్య చేసిన కేసులో నిందితుడికి కడప పోక్సో కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.8 వేల జరిమానా విధించింది. బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.బద్వేలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో 2024 అక్టోబర్ 19న నమోదైన కేసు వివరాలను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ వెల్లడించారు. కేసు ప్రకారం జక్కల విగ్నేష్ అలియాస్ సాయి (19) ప్రేమ పేరుతో మైనర్ బాలికను నమ్మించి బద్వేలు రూరల్ పరిధిలోని పి.పి.కుంట అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం పెట్రోల్ పోసి నిప్పంటించడంతో తీవ్రంగా గాయపడిన బాలిక చికిత్స పొందుతూ మృతి చెందింది.కేసు దర్యాప్తు చేపట్టిన అప్పటి బద్వేలు రూరల్ సీఐ ఎం. నాగభూషణం సాంకేతిక ఆధారాలను సేకరించి, నేరం జరిగిన 30 గంటల్లోనే నిందితుడిని అరెస్టు చేశారు. 60 మందికిపైగా సాక్షులను విచారించి 90 రోజుల్లో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ప్రస్తుత బద్వేలు రూరల్ సీఐ ఎన్. కృష్ణయ్య సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరుపరచడంతో పాటు కేసు విచారణ వేగంగా జరిగేలా చర్యలు చేపట్టారు.కేసులో సమర్థవంతంగా దర్యాప్తు, ప్రాసిక్యూషన్‌కు సహకరించిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. అప్పటి సీఐ ఎం. నాగభూషణం, ప్రస్తుత సీఐ ఎన్. కృష్ణయ్య, ఎస్ఐ కె. శ్రీకాంత్, ఏఎస్ఐ ఏ. నాగేంద్ర, సిబ్బంది, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. వేణుగోపాల్‌లకు ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులు అందజేశారు.మహిళలు, బాలికలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. నేరం రుజువైతే చట్ట ప్రకారం శిక్ష పడేలా పకడ్బందీ దర్యాప్తు, సమర్థవంతమైన ప్రాసిక్యూషన్ కొనసాగుతుందని పేర్కొన్నారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
20 - 09 - 2026

# పులివెందులలో వైభవంగా గణేష్ లడ్డు వేలం

**● 62,100కి కైవసం చేసుకున్న మహేశ్వర్ రెడ్డి**



**పులివెందుల టౌన్ మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** పులివెందుల పట్టణంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా స్థానిక హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వెనుక వీధిలో ఉన్న గణపతి నగర్‌లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహ లడ్డు వేలంపాట శుక్రవారం రాత్రి భక్తుల పోటాపోటీ నడుమ ఎంతో ఉత్సాహభరితంగా సాగింది. ఈ వేలంపాటలో కాలనీవాసులు, పట్టణ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదం కోసం పోటీపడ్డారు. చివరకు స్థానిక భక్తుడు మహేశ్వర్ రెడ్డి గరిష్టంగా ₹62,100 (అరవై రెండు వేల వంద రూపాయలు) పలికి ఈ పవిత్రమైన గణపతి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు. లడ్డును దక్కించుకున్న మహేశ్వర్ రెడ్డిని ఉత్సవ కమిటీ సభ్యులు మరియు కాలనీ పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. వినాయకుడి లడ్డును వేలంలో దక్కించుకోవడం వల్ల ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు చేకూరుతాయని భక్తులు తమ నమ్మకాన్ని వ్యక్తపరిచారు. ఈ వేలంపాట అనంతరం మంగళవాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాల నడుమ గణనాథుని నిమజ్జనోత్సవం వైభవంగా నిర్వహించారు.

# ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్మన్ పీఠం బీసీలకే కేటాయించాలి: ఉక్కు ప్రవీణ్

**● టీడీపీ అధినేత నారా లోకేష్‌కు వినతి**

**● పార్టీ కోసం కష్టపడిన వారికే తొలి ప్రాధాన్యం ఇవ్వాలి**



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బీసీలకు కేటాయించాలని టీడీపీ మాజీ ఇన్‌ఛార్జ్ ఉక్కు ప్రవీణ్ కోరారు. ఈ మేరకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు వినతి చేసినట్లు తెలిపారు. బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే పార్టీ తెలుగుదేశమని పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎదురైన ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కొని కౌన్సిలర్లుగా పోటీ చేసిన వారికి టికెట్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వైసీపీ నాయకుల వేధింపులకు గురైన వారిలో అర్హులకు చైర్మన్ పదవి దక్కేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. తన ప్రతిపాదనకు స్థానిక కూటమి నాయకులంతా మద్దతు తెలపాలని కోరారు. 2019 నుంచి పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తొలి అవకాశం ఇవ్వాలని సూచించారు. ప్రొద్దుటూరులో టీడీపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిపై ఉక్కు ప్రవీణ్ విమర్శలు చేశారు. తాను అడిగిన ప్రశ్నలకు రాచమల్లు సమాధానం చెప్పలేకపోతున్నారని ఆరోపించారు. ప్రొద్దుటూరు టౌన్ బ్యాంకులో అక్రమాలు జరుగుతున్నాయనే అంశాన్ని మొదట వెలుగులోకి తెచ్చింది తానేనని పేర్కొన్నారు. ప్రస్తుతం రాచమల్లు టౌన్ బ్యాంకుపై చేస్తున్న అవినీతి ఆరోపణల వెనుక కారణాలను ప్రశ్నించారు. ఈ సందర్భంగా రాచమల్లు మానసిక పరిస్థితిపై కూడా ఆయన వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారు.

# సేవా కార్యక్రమాలతో చిన్నారి చందన పుట్టినరోజు వేడుకలు

**- అర్బన్ హాస్టల్ విద్యార్థులకు అల్పాహారం, వృద్ధాశ్రమంలో అన్నదానం**



**సిద్దవటం, మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** మండలంలోని మాధవరం-1 గ్రామానికి చెందిన 'మన ఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ' ఆధ్వర్యంలో శనివారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సంస్థ సభ్యులు మేరువ నారాయణ, భాగ్యలక్ష్మి దంపతుల కుమార్తె చిన్నారి చందన పుట్టినరోజు సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు విజయ, చరణ్ తేజల సహకారంతో ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా కడపలోని అర్బన్ హాస్టల్ లోని 110 మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారంగా ఇడ్లీ, వడ, చట్నీ, స్వీటు పంపిణీ చేశారు. అనంతరం ప్రొద్దుటూరులోని మదర్ థెరిసా సేవా వృద్ధాశ్రమంలోని అవ్వా తాతలకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో హాస్టల్ సిబ్బంది, వృద్ధాశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి శుభ సందర్భాలను నిరుపేదలు, నిరాశ్రయులకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి సేవా గుణం వల్ల సమాజంలో మార్పు వస్తుందన్నారు. చిన్నారి చందన మరెన్నో పుట్టినరోజులు జరుపుకుని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అవకాడో పంటను సందర్శించిన జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు



**లింగాల మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** మండల పరిధిలోని వెలిదండ్ల గ్రామంలో శనివారం కర్ణ వరదారెడ్డి సాగు చేస్తున్న అవకాడో పంటను జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రమణ్యేశరరావు , జిల్లా ఉద్యాన అధికారి హరిప్రసాద్ లు స్థానిక మండల వ్యవసాయ అధికారి రమేష్, ఉద్యాన అధికారి దీపా తో కలిసి అవకాడో పంటను సందర్శించారు. జిల్లా అధికారులు మాట్లాడుతూ ఇటీవలి కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మెచ్చుకున్న తీరును వారు ప్రశంసిస్తూ మన యువ రైతు అవకాడో పంటను సాగు చేస్తున్న తీరు అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అలాగే రైతు వరద రెడ్డి మాట్లాడుతూ అవకాడో పంటను 2022 డిసెంబర్ నెల నుంచి 1.61 ఎకరాలలో సాగు చేస్తున్నానని ఈ సంవత్సరం 3 టన్నుల వరకు దిగుబడి వచ్చిందని ఈ పంట సాగు చేయడం వల్ల గౌరవ మోదీ గారు నా పేరును ప్రశంసించడం అలాగే జిల్లా, మండల వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది జగదీశ్, గ్రామ రైతులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉయ్యూరు జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు విజిలెన్స్‌పై అవగాహన



**ఉయ్యూరు మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** 2026: విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్2026ను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఉయ్యూరు శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉయ్యూరులోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థుల కు స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు విజిలెన్స్, నిజాయితీ, సమగ్రత (ఇంటిగ్రిటీ) ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ విజిలెన్స్ ఇన్‌చార్జి బి. హరీష్ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విజిలెన్స్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో నిజాయితీ, నైతిక విలువలను పాటిస్తూ సమగ్రతను పెంపొందించుకోవాలని సూచించారు. అవినీతి నిరోధక చర్యల్లో విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు తమవంతు బాధ్యతను నిర్వర్తించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రీజినల్ మేనేజర్ కె. ఆంజనేయులు, జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ప్రిన్సిపల్ టి. నాగేశ్వరరావు, రీజినల్ ఆఫీసర్ జగదీష్, ఉయ్యూరు బ్రాంచ్ మేనేజర్ కె. భావన తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట: ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. రెవెన్యూ, విద్యుత్, రహదారులు, సంక్షేమ పథకాలు, ఇళ్ల స్థలాలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలను కేవలం వినడమే కాకుండా, అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీ పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా దర్బార్ రోజునే కాకుండా ప్రతిరోజూ పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని, నిత్యం వందలాది మంది తమ సమస్యలతో వస్తుంటారని తెలిపారు. వారి సమస్యలను ఓపికగా విని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రజా దర్బార్‌కు వచ్చి వినతులు అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టీడీపీ కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఈవీ సుధాకర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు.

**- ఐవిఆర్‌ఎస్‌లో సానుకూల అభిప్రాయం పెరిగేలా సేవలందించాలి: కమిషనర్**



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి, మెరుగైన పౌర సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని మున్సిపల్ కమిషనర్ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలకు సూచించారు. శనివారం ప్రొద్దుటూరు పురపాలక సంఘ పరిధిలోని వార్డు సచివాలయాల్లో నిర్వహిస్తున్న ఫిర్యాదు రిజిస్టర్లపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేసి, సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కరించిన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. ప్రజల సంతృప్తే లక్ష్యం సచివాలయాలకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా, ఓపికగా వ్యవహరిస్తూ వారి సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని కమిషనర్ సూచించారు. ప్రజలకు అందిస్తున్న సేవలపై ఐ వి ఆర్ ఎస్ ద్వారా నమోదయ్యే అభిప్రాయాల్లో సానుకూలత పెరిగేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రజల సమస్యలకు సత్వర స్పందన, నాణ్యమైన సేవల ద్వారా మున్సిపల్ పరిపాలనపై విశ్వాసాన్ని పెంపొందించాలని స్పష్టం చేశారు.

# అనాథ వ్యక్తిని ఆశ్రమానికి తరలించిన ఎస్ఐ రేనాటి శివనాగిరెడ్డి



**తొండూరు మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** మండల పరిధిలోని ఇనగలూరు గ్రామం సమీపాన మొగుమూరు వాగు ప్రక్కన కొంతకాలంగా అనాథగా, దీనస్థితిలో ఉంటున్న ఓ వ్యక్తిని పోలీసులు గుర్తించి సమాచారాన్ని ఎస్ఐకి అందజేయగా ఎస్సై శివనాగిరెడ్డి మానవతా దృక్పథంతో ఆ వ్యక్తిని ముద్దనూరు ఆశ్రమానికి తరలించారు. స్థానికుల సమాచారం మేరకు స్పందించిన ఎస్ఐ శివనాగిరెడ్డి అక్కడికి చేరుకుని, ఆ వ్యక్తి పరిస్థితిని పరిశీలించారు. ఆ వ్యక్తికి కుటుంబ సభ్యులు లేదా ఆదుకునే వారు ఎవరూ లేకపోవడంతో, అతడిని సురక్షిత ప్రాంతానికి తరలించి ఆశ్రయం కల్పించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఎస్ఐ శివనాగిరెడ్డి పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది అతడిని ముద్దనూరులోని ఆశ్రమానికి తరలించి, అక్కడ ఆశ్రయం కల్పించారు. ఆశ్రమ నిర్వాహకులతో మాట్లాడి అతడి సంరక్షణకు అవసరమైన ఏర్పాట్లు చేయించారు. నిరాశ్రయుడైన వ్యక్తిని గుర్తించి, మానవతా దృక్పథంతో స్పందించి ఆశ్రమానికి తరలించిన ఎస్ఐ శివనాగిరెడ్డి పోలీసు సిబ్బందిని స్థానికులు అభినందించారు. సమాజంలో ఎవరైనా అనాథలుగా, నిరాశ్రయులుగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, వారికి అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



# తాగునీటి కోసం ఖాళీ బిందెలతో ఎస్సీ కాలనీ వాసుల నిరసన

**సిద్ధవటం, మన జనప్రగతి, సెప్టెంబర్ 19:-** మండలంలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా తమ కాలనీకి తాగునీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రాత్రి వేళల్లో వీధి విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో విషపురుగులు సంచరిస్తున్నాయని, భయాందోళనతో గడుపుతున్నామని తెలిపారు. ఈ సమస్యలపై పలుమార్లు అధికారులకు విన్నవించినా పరిష్కారం కాలేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఉప్పరపల్లి పంచాయతీ కార్యదర్శి నవీన్ ను వివరణ కోరగా, కాలనీలోని మంచినీటి బోరులో భూగర్భ జలాలు అడుగంటిపోవడం వల్లే నీటి ఎద్దడి ఏర్పడిందని, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

# మోహనీరూపంలో భక్తులను కటాక్షించిన శ్రీ మలయప్పస్వామి



**తిరుమల, మన జనప్రగతి సెప్టెంబరు 19:-** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన శనివారం ఉదయం శ్రీ మలయప్ప స్వామివారు మోహినీ అవతారంలో సర్వాలంకార భూషితుడై జగన్మోహనాకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై భక్తులకు అభయమిచ్చారు. గజరాజులు ముందుగా నడుస్తుండగా, భక్తబృందాల భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి పల్లకీసేవ వైభవంగా సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూరహారతులు సమర్పిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు

# చంద్రప్రభ వాహనంపై శ్రీ రంగనాథుడు దర్శనం



**పులివెందుల టౌన్ మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** శ్రీ రంగనాథ స్వామి వారి నూలు పూజ ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీరంగనాథ స్వామి చంద్రప్రభ వాహనంపై శ్రీదేవి ,భూదేవి సమేతశీ గా భక్తులకు దర్శనమిచ్చారు .ఆలయ అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి అభిషేకాలు పూజలు నిర్వహించారు. సాయంత్రం చంద్రప్రభ వాహనంపై కొలువుతీరిన స్వామివారిని ఉభయ దారులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఈవో కెవి రమణ ,సిబ్బంది పురుషోత్తం ,విజయ్, శ్రీ రంగ నాథ ట్రస్ట్ సీఈవో అల్లం రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షాన నిలవండి

**వైకాపా జిల్లా అధ్యక్షుని కలిసిన ప్రసాద్ రెడ్డి**

**వేంపల్లె మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** రైతులకు మద్దతుగా, రైతుల పక్షాన నిలవండని వైకాపా జిల్లా అధ్యక్షుడు, కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి సూచించారని వైకాపా జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడు కత్తులూరు ఆర్ ఎల్ వి ప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం కడపలో నిర్వహించిన వైకాపా రైతు విభాగం కార్యక్రమానికి హాజరైన జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డిని ప్రసాద్ రెడ్డి తో పాటు జిల్లా వైకాపా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి పాములూరు మస్తాన్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా రైతుల పక్షాన వారి సమస్యలపై పోరాడాలని జిల్లా అధ్యక్షుడు తమకు సూచించారని ప్రసాద్ రెడ్డి తెలిపారు.



## ట్రిపుల్ ఐటీ విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవరుచుకోవాలి: డైరెక్టర్ విజయ ప్రకాష్




**వేంపల్లె మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** ట్రిపుల్ ఐటీ విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని డైరెక్టర్ ఆచార్య విజయ ప్రకాష్ అన్నారు. ట్రిబుల్ ఐటీ లో శనివారం ఎన్ఎస్-ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల క్రీడాస్థలంలో పెరిగిపోయిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో సత్సంబందాలు ఏర్పడతాయన్నారు. కార్యక్రమంలో ఏవో రవికుమార్ అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త దీప్తి, ఎన్ఎస్ఎస్ అధికారులు అరుణ్ కుమార్ రెడ్డి, కోటేశ్వరి, తిరుపతిరెడ్డి, సుబ్బరాయుడు, గోవర్ధన్, సత్యానంద, అనిత, కోనప్ప, రత్నకుమారి,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి శక్తులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మీలు



**ఓబులవారిపల్లి మన జనప్రగతి సెప్టెంబర్ 19 :-** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం. మన్నంపేట, ఎల్లాయిపల్లి, చిన్న బోరంపాడు, ఇతర పంచాయతీలలో శనివారం రైల్వే కోడూరు శాసనసభ్యులు కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జ్ ఒక్కరూపానందరెడ్డి సతీమణి, ముక్కా వరలక్ష్మీలు మరియు కూటమి నాయకులు. గ్రామాల్లో పర్యటించి సీఎం సహాయనిధి చెక్కులను ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు, ఈ సందర్భంగా లబ్ధిదారులను ద్వేషించే వారు మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత. ప్రభుత్వ పథకాలు ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రం అంచలంచెలుగా అభివృద్ధి చెందుతుందన్నారు, అంతేకాకుండా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే రెండో స్థానంలో ఉందన్నారు, అత్యధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ సహాయనిది మన రాష్ట్రం అందుకే అధికంగా వచ్చాయన్నారు సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు ఒక ఆర్థిక నిధి అని వారు సూచించారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వాసుదేవరెడ్డి కల్లా చలపతి సుబ్రమణ్యం నాయుడు బత్తిన వేణుగోపాల్ రెడ్డి. కోటేశ్వర్ నాయుడు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

## బసరకోడు ఈరన్నను పరామర్శించిన వైఎస్ఆర్సిపి పట్టణ ప్రచార అధ్యక్షులు పరిగెలనారాయణ....



**ఆదోని మన జనప్రగతి సెప్టెంబర్ 19 :**

ఆదోని. మండల పరిధిలోని బసరకోడు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, మాజీ వైస్ సర్పంచ్ గొల్ల ఈరన్న.పక్షవాతం బారిన పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఆదోని. వైస్సార్సీపీ. పట్టణ ప్రచార అధ్యక్షులు పరిగెల.నారాయణ.కపటి. చంద్రశేఖర్ గౌడ్. దక్షిణామూర్తి స్వామి. ఆశీర్వాదం.లు శనివారం.ఈరన్న నివాసానికి వెళ్ళి ఆయనను పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నరు , కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆయనకు. పండ్లు బ్రెడ్లు.సాయం అందజేశారు. బాధితునికి, ఆయన కుటుంబానికి అన్ని విధాలా అండగా. మాజీ ఎమ్మెల్యే. వై. సాయిప్రసాద్ రెడ్డి.యువ నాయకులువై. జయమనోజ్ రెడ్డి వైఎస్ఆర్. కాంగ్రెస్ పార్టీ.అండగా. ఉంటుంది అనిహామీ ఇచ్చారు.

## కాలువ పూడ్చివేతతో డ్రైనేజీ నీరు నిల్వ

- లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ కాలువ నిరుపయోగం..
- చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల డిమాండ్



**సిద్ధవటం, మన జనప్రగతి, సెప్టెంబరు 19:-** కడపచెన్నై జాతీయ రహదారిపై మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని మహబూబ్‌నగర్ నుంచి బంగారుపేట బ్రిడ్జి వద్ద వంకలోకి డ్రైనేజీ, వర్షపు నీరు వెళ్లేందుకు నిర్మించిన సీసీ కాలువ పూడ్చివేతతో నిరుపయోగంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువ దాటి వీధుల్లోకి వాహనాలు వెళ్లేందుకు పలువురు సొంత ఖర్చులతో కాలువపై కాంక్రీట్ వంతెనలు ఏర్పాటు చేసుకున్నారు. అయితే కొందరు గృహ యజమానులు, దుకాణదారులు నీటి ప్రవాహానికి అడ్డంగా కాలువలో గ్రావెల్, మట్టి పోసి పూడ్చి చదును చేయడంతో నీరు వెళ్లే మార్గం లేక నిల్వ ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాలువను పూడ్చవద్దని పంచాయతీ అధికారులు సూచించినప్పటికీ మరికొందరు మట్టి, గ్రావెల్ పోస్తుండటంపై సొంత ఖర్చుతో కాంక్రీట్ వంతెనలు నిర్మించుకున్న వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కాలువను పూడ్చివేస్తే వర్షాకాలంలో నీరు ఎలా వెళ్లేదని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి నాన్సీని వివరణ కోరగా, ఇటీవల కాలువలో గ్రావెల్ పోసిన వారికి సూచనలు చేశామని తెలిపారు. ఈ అంశాన్ని మరోసారి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత వారికి నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయం కాకినాడలో స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**కాకినాడ మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** జిల్లా కేంద్ర గ్రంథాలయం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న "స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని శనివారం తేదీన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనం అంతటా దుమ్ము, ధూళి లేకుండా శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు, గ్రంథాలయ పరిసర ప్రాంతాల్లో పెరిగిన కలుపు మొక్కలు, గడ్డిని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం జరిగింది. గ్రంథాలయానికి వచ్చే పాఠకులు, విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె జె ఎల్ ఎస్,కుమారి పాల్గొని పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని, మన ఇల్లు, కార్యాలయం, గ్రంథాలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఉద్దేశమని. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటిస్తూ, పరిసరాలను స్వచ్ఛంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది.

## చిన్నారి కుటుంబానికి హరీష్ బాబు పరామర్శ



**ధర్మవరం, మన జనప్రగతి సెప్టెంబర్ 19: -** ధర్మవరం పట్టణంలోని కదిరి గేటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తొమ్మిదేళ్ల చిన్నారి వర్షిత కుటుంబాన్ని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు శనివారం పరామర్శించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు పోస్టుమార్టం, దహన సంస్కారాలు పూర్తయ్యే వరకు కుటుంబ సభ్యులకు అందుబాటులో ఉండి ధైర్యం చెప్పారు.ప్రమాదంలో గాయపడిన వారిని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి, వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలను తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.బాధిత కుటుంబం ఈ కష్ట సమయంలో ఒంటరిగా భావించవద్దని, ప్రభుత్వం, మంత్రి సత్యకుమార్ యాదవ్ అండగా ఉంటారని హరీష్ బాబు తెలిపారు.

## జడ్పీ ఆవరణంలో నూతన కాంప్లెక్స్ ప్రారంభం

**కడప మన జనప్రగతి సెప్టెంబర్ 19 :-** కడప జిల్లా పరిషత్ ఆవరణంలో నూతన వాణిజ్య సముదాయాన్ని ప్రారంభించిన టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ రామ్ గోవింద్ రెడ్డి వైస్ చైర్మన్ బిట్టు బాలయ్య జడ్పీ సిబ్బంది పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించి, అనంతరం నూతన భవన సముదాయాన్ని పరిశీలించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక వ్యాపారులకు అనుకూలమైన వాతావరణం కల్పించడంతో పాటు జిల్లా పరిషత్‌కు శాశ్వత ఆదాయ వనరులను సమకూర్చే దిశగా ఈ వాణిజ్య సముదాయం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. కడప నగర సమగ్రాభివృద్ధికి, వ్యాపార-వాణిజ్య రంగాల పురోగతికి కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి ముఖ్య నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గరుడసేవ ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు



**తిరుమల, మన జనప్రగతి సెప్టెంబరు 19:-** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో అత్యంత వైభవంగా జరిగే గరుడవాహన సేవను పురస్కరించుకుని టీటీడీ చేపట్టిన ఏర్పాట్లను చైర్మన్ బి.ఆర్. నాయుడు శనివారం పరిశీలించారు.టీటీడీ అదనపు ఈవో శ సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవో డా. ఎ. శరత్, సీవీఎస్వో కె.వి. మురళీకృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు, బోర్డు సభ్యులు, ఇతర అధికారులతో కలిసి శ్రీవారి ఆలయం చుట్టూ ఉన్న నాలుగు మాడవీధుల్లోని గ్యాలరీలను చైర్మన్ పరిశీలించారు.గరుడసేవను దర్శించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు కల్పిస్తున్న అన్నప్రసాదం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను ఆయన స్వయంగా పరిశీలించి, భక్తులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. టీటీడీ ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, భక్తుల సౌకర్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టి, నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.గరుడవాహన సేవను దర్శించేందుకు తరలివచ్చిన భక్తులతో మాడవీధుల్లోని గ్యాలరీలు నిండిపోవడంతో, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అధికారులు, సిబ్బంది నిరంతరం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## గణేష్ ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమం

**- పాల్గొన్న కాంగ్రెస్ కడప నగర అధ్యక్షులు గౌస్ పీర్**



**కడప మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మాసాపేట 6వ వీధిలోని రాములవారి ఆలయం వద్ద ఏ.ఆర్.వి. యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కడప నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్ ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గౌస్ పీర్ మాట్లాడుతూ, వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అన్నదాన కార్యక్రమంలో తనను భాగస్వామిని చేసినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఇక్కడి ప్రజలకు ఎప్పుడు, ఎలాంటి ఇబ్బంది వచ్చినా నా వంతు సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటాను. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఏ ప్రజా కార్యక్రమానికైనా కాంగ్రెస్ పార్టీ తరఫున ముందుండి సహకరిస్తాం అని గౌస్ పీర్ హామీ ఇచ్చారు.రాబోయే కడప కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆశీర్వాదం లభించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సాయి, మురళీకృష్ణ తదితరులు గౌస్ పీర్‌ను ఘనంగా సత్కరించి ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అంజన్ కుమార్, ఫజరుల్లా, సౌధాకర్, సాదిక్, మహబూబ్ బాషా, ముబారక్, సయ్యద్ అన్వర్, షేక్ అన్వార్, సిద్ధిక్, మురాద్, ఆరిఫ్, హేమచంద్ర, విజయ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ రవి వ్యాఖ్యలపై వైసీపీ నేతల విమర్శలు



**పులివెందుల టౌన్ మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** బీటెక్ రవి ఇటీవల నిర్వహించిన విలేకరుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలపై లింగాల మండల వైసీపీ నాయకులు స్పందించారు. స్థానిక భాకరాపురం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారంలో బీటెక్ రవి తగిన చొరవ చూపడం లేదని విమర్శించారు.ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు హెచ్చరికలు ఉన్నప్పటికీ 10 టీఎంసీల సామర్థ్యం కలిగిన సీబీఆర్‌ను పూర్తిస్థాయిలో నీటితో నింపేందుకు అవసరమైన చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. ప్రస్తుతం సీబీఆర్‌లో సుమారు మూడు టీఎంసీల నీరు మాత్రమే ఉందని, రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి వనరుల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.లింగాల మండల రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలను పరిష్కరించడంలో స్థానిక ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పులివెందుల నియోజకవర్గంలో అరటి రైతులకు ఉపయోగపడే బనానా ప్రాసెసింగ్, కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.పులివెందుల మెడికల్ కాలేజీకి మంజూరైన 50 సీట్ల అంశంపై కూడా ప్రభుత్వం నుంచి స్పష్టత తీసుకురావాలని, ఈ విషయంపై బీటెక్ రవి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వైసీపీ నాయకులు సూచించారు. అకాల వర్షాల కారణంగా అరటి రైతులు నష్టపోతున్న నేపథ్యంలో వారికి పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.సమావేశంలో రైతు విభాగం అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ బాబు రెడ్డి, వైసీపీ నాయకులు సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన టీడీపీ నాయకుడికి హరీష్ బాబు పరామర్శ



**ధర్మవరం, మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** బత్తలపల్లి మండలం తంబాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ఆదినారాయణ రెడ్డిని నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు శనివారం పరామర్శించారు. ఇటీవల జరిగిన దాడిలో గాయపడిన ఆదినారాయణ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులతో మాట్లాడారు.మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచన మేరకు బాధిత కుటుంబంతో ఫోన్‌లో మాట్లాడించారు. ఈ సందర్భంగా మంత్రి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి తెలుసుకున్న మంత్రి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు.నేరానికి పాల్పడిన వారు ఎవరైనా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం అండగా ఉంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ భరోసా ఇచ్చారు.

# పోలీసు పరేడ్ మైదానంలో ఘనంగా స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమం

● మొక్కలు నాటి, పరిసరాలను పరిశుభ్రం చేసిన జిల్లా ఎస్పీ



**కాకినాడ, మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** కాకినాడ జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో శనివారం స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటడంతో పాటు, పరిసరాలను పరిశుభ్రపరిచే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డా. మహంతి కిషోర్ కుమార్, అడిషనల్ ఎస్పీ (ఏఆర్) ఎస్ శ్రీనివాసరావు మరియు ఇతర అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కల పెంపకం ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా స్వీకరించి, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం సమిష్టిగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బి డిఎస్పీ కెవివి సత్యనారాయణ, ట్రాఫిక్ వన్ ఇన్స్పెక్టర్ ఎన్ రమేష్, ట్రాఫిక్ 2 ఇన్స్పెక్టర్ డి రామారావు, కాకినాడ రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ ఎం అప్పలనాయుడు, కాకినాడ రూరల్ ఇన్స్పెక్టర్ డి చైతన్య కృష్ణ, పోర్ట్ ఇన్స్పెక్టర్ పి సునీల్ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి దుర్గాప్రసాద్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ వి శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎం నరసింహ మూర్తి, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# చెరువు మట్టి తరలింపులో మట్టి మాఫియా దందా

● అరికట్టే అధికారులు లేవా..?



**ఓబులవారిపల్లి మన జనప్రగతి సెప్టెంబర్ 19 :-** తిరుపతి జిల్లా రైల్వే కోడ్ నియోజకవర్గ ఓబులవారిపల్లి. పుల్లంపేట మండలాలలో రెడ్డిపల్లి చెరువు ఊ లో ఉన్న విలువైన మట్టి ఖనిజాన్ని మట్టి మాఫియా విచ్చలవిడిగా ట్రిప్పు వెయ్యి రూపాయల నుంచి. 1200 రూపాయల వరకు రైతులకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. రంగంపల్లి చెరువు మరియు రెడ్డిపల్లి చెరువులో ప్రతినిత్యం మట్టి మాఫియా మట్టిన తరలిస్తూ దందా చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి, వీటిని నివారించాల్సిన అధికారులు పట్టినట్లు వ్యవహరిస్తూ. చోద్యం చూస్తున్నట్లు ఆరోపిస్తున్నారు అంతేకాకుండా ఎక్కడపడితే అక్కడ గుంతలు తొవ్వి. విలువైన. మట్టిని తరలిస్తూ రేపు వర్షం వచ్చినప్పుడు ఈ ప్రాంతాలలో పశువులు పిల్లలు తిరుగుతూ ఉంటే ప్రమాదాలను భారీపడి మృత్యువాత పడతారని పలువురు ప్రజలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు ఆర్థిక విశ్లేషకులు అధికారులు కోరుతున్నారు . ప్రస్తుతం మట్టి మాఫియా పై సంబంధిత అధికారులు తెలియజేసుకోకపోతే రాను న్న రోజుల్లో మట్టి మీ అభి కట్టేవారు లేకుండా పోతున్నారని పలువురు అధికారులు కోరుతున్నారు. అలాగే అనుమతులు పొందితే ప్రభుత్వానికి కొంతవరకు ఆర్థిక గండి పడకుండా కొంత ప్రభుత్వానికి చెందుతుందని పలువురు నాయకులు రైతులు కోరుతున్నారు

# ఉన్నత విద్య పోటీ పరీక్షలలో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పాల్గొనాలి: డైరెక్టర్ విజయ ప్రకాష్



**వేంపల్లె మన జనప్రగతి సెప్టెంబర్ 19 :-** ఉన్నత విద్య పోటీ పరీక్షలలో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పాల్గొనాలని డైరెక్టర్ ఆచార్య విజయ ప్రకాష్ అన్నారు. ట్రిపుల్ ఐటీ లో శనివారం ఉన్నత విద్య పోటీ పరీక్షల సెల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఏస్ గేట్ అకాడమీ ఆధ్వర్యంలో గేట్ 2027 సన్నద్ధ కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ఏస్ గేట్ అకాడమీ వారు నిర్వహించే కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ మేధస్సును పదును పెట్టుకోవాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాలను, అధ్యాపకుల సూచనలను గుర్తించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ట్రిబుల్ ఐటీ లో గత ఏడాది 160 మందికి పైగా విద్యార్థులు గేట్ ర్యాంకులు సాధించారని, ఈ ధపా ఆ సంఖ్య మరింత పెరగాలన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, సెంట్రల్ కోఆర్డినేటర్ కోటేశ్వరి, సెంట్రల్ డిన్ కొండారెడ్డి,సిఎస్సి విభాగాధిపతి రత్నకుమారి, హెచ్ ఈ సి కోఆర్డినేటర్ భాస్కరయ్య, ఏస్ గేట్ అకాడమీ ప్రతినిధులు మణి మోహన్ త్రినాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏ వ్యాధినైనా తొలి దశలో గుర్తిస్తే మెరుగైన ఫలితాలు

● మూత్ర పిండాలు, నరాల సంబంధిత వ్యాధులకు యశోదలో అధునాతన చికిత్స



**కాకినాడ, మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** మూత్రపిండాలు, ప్రోస్టేట్, మూత్రాశయం, మూత్రనాళాలకు సంబంధించిన వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే ఆధునిక చికిత్సలతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని యశోద ఆసుపత్రి సోమాజిగూడ యూనిట్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ కౌశిక్ అమంచర్ల తెలిపారు. కాకినాడలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కిడ్నీ క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, కిడ్నీ రాళ్లు, కిడ్నీ వైఫల్యం తదితర సమస్యలకు రోబోటిక్ సర్జరీ, కిడ్నీ మార్పిడి వంటి ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మూత్రంలో రక్తం పడటం, మూత్ర విసర్జనలో ఇబ్బంది, నడుము నొప్పి వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కిడ్నీ మార్పిడి చేయించుకున్న వారు ఒక నెల తర్వాత వారి రోజువారి కార్యక్రమాల్లో పాల్గొని కౌశిక్ చెప్పారు. యశోద ఆసుపత్రుల న్యూరో ఫిజీషియన్ డాక్టర్ మోహన్ కృష్ణ జొన్నలగడ్డ మాట్లాడుతూ పక్షవాతం (స్ట్రోక్) చికిత్సలో సమయమే కీలకమని అన్నారు. ముఖం వాలిపోవడం, చేయి లేదా కాలు బలహీనపడటం, మాట తడబడటం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి తరలించాలని సూచించారు. సరైన సమయంలో చికిత్స అందితే శాశ్వత వైకల్యాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ మార్కెటింగ్ మేనేజర్ బాల వీరభద్ర నల్లం, కాకినాడ ఏరియా సీనియర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శివకుమార్ పాల్గొన్నారు.

# మూడు కేసుల్లో లోకాయుక్త క్రమశిక్షణ చర్యలు

- అక్రమ భూ రిజిస్ట్రేషన్లు రద్దు



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** ప్రభుత్వ ఉద్యోగులపై వచ్చిన మూడు వేరు వేరు ఆరోపణలపై లోకాయుక్త జస్టిస్టి మల్లికార్జునరావు క్రమశిక్షణ చర్యలకు ఆదేశించారు. శనివారం లోకాయుక్త కార్యాలయం నుండి వెలువడిన వివరాలు ఇలా ఉన్నాయి. ఫిర్యాదు నెంబర్ 1793/ 2023/బి 1 కు సంబంధించి అప్పటి జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఫిర్యాదు మేరకు సర్వేనెంబర్ 676,630 మరియు 636 సర్వే నంబర్లలో 24.2 ఎకరాల అసైన్డ్ భూమికి సంబంధించి డి. ఓబుల రాజు కు ఢీ పట్టా విషయంలో జరిగిన అవకతవకలపై అప్పటి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లపై అభియోగాలు వచ్చాయి. వాటిని విచారణ జరపగా అవి రుజువు కావడంతో వారిపై మూడు సంవత్సరాల నెల పెన్షన్లు, 27.78 లక్షల రికవరీ చేయాలని లోకాయుక్త చర్యలకు సిఫార్సు చేసి కేసు మూసివేశారు. అలాగే రెండో కేసు నంబర్ 1024/ 2020 /బి 1 కేసుకు సంబంధించి ఏలూరు రూరల్ మండలం శనివారపు పేట కు చెందిన ఎమ్మార్పీఎస్ జనరల్ సెక్రెటరీ కె.రమేష్ గ్రామపంచాయతీలో స్వచ్ఛందర నిధులు దుర్వినియోగమైనట్లు ఫిర్యాదు చేశారు. ఈ కేసు పై విచారణ జరిపి ఆధారాలు రుజువు కావడంతో శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని లోకాయుక్త ఆదేశిస్తూ కేసును ముగించారు. మూడో కేసులో కేసు నంబర్ 528/2023/బి1 కు సంబంధించి కడప జిల్లాకు చెందిన చంద్రగిరి లంబోదర కృష్ణాపురం రెవిన్యూ గ్రామం సర్వేనెంబర్ 23/3లో నిషేధిత జాబితాలో భూమి ఉన్నప్పటికీ, అప్పటి కడప రూరల్ సబ్ రిజిస్టర్ ఎలాంటి ఆధారాలు పరిశీలించకుండా రిజిస్ట్రేషన్ చేశారని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పై విచారణ జరిపి డాక్యుమెంట్ నెంబర్ 54 11/2019 కి సంబంధించి మూడు రిజిస్ట్రేషన్లు రద్దుచేసి రెవెన్యూ కార్యాలయంలో వాటి మార్పులు చేయాలని ఆదేశించారు. ఫిర్యాదుదారుడి సమస్య పరిష్కారం కావడంతో ఈ కేసును కూడా మూసివేస్తున్నట్లు లోకాయుక్త తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో లోకాయుక్త ఎప్పుడూ ఉంటుందని జస్టిస్ టి. మల్లికార్జున రావు తెలిపారు.

# పులివెందులలో వైభవంగా గణేష్ లడ్డు వేలం

- రెండు లక్షల ఇరవై వేలు (2,20,000)కి కైవసం చేసుకున్న ఇరికిరెడ్డి వీరారెడ్డి



**పులివెందుల మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల పట్టణంలోనీ రిషి స్కూల్ బ్యాక్ సైడ్ గజానన సేవా సమితి వారు ఏర్పాటుచేసిన వినాయక చవితి ఉత్సవాల ముగింపు వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా పులివెందులలోని రిషి స్కూల్ బ్యాక్ సైడ్ గాజానన సేవా సమితి వారు ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం దగ్గర లడ్డు వేలంపాట శనివారం ఉదయం 11 గంటలకు పోటాపోటీ నడుమ ఎంతో ఉత్సాహభరితంగా సాగింది. ఈ వేలంపాటలో కాలనీవాసులు, పట్టణ భక్తులే కాకుండా హైదరాబాద్ నెల్లూరు నుంచి కూడా వచ్చిన భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదం కోసం పోటీపడ్డారు. చివరకు స్థానిక భక్తుడు ఇరికిరెడ్డి వీరారెడ్డి రికార్డ్ స్థాయిలో ₹2,20,000 (అక్షరాల రెండు లక్షల ఇరవై వేల రూపాయలు) పలికి ఈ పవిత్రమైన గణపతి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు. లడ్డును దక్కించుకున్న ఇరికిరెడ్డి వీరారెడ్డినీ వారి సతీమణి ని ఉత్సవ కమిటీ సభ్యులు మరియు కాలనీ పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. వినాయకుడి లడ్డును వేలంలో దక్కించుకోవడం వల్ల ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు చేకూరుతాయని భక్తులు తమ నమ్మకాన్ని వ్యక్తపరిచారు. ఈ వేలంపాట అనంతరం మంగళవాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాల నడుమ గణనాథుని లడ్డూ ను వారి ఇంటి వద్దకు ఎంతో వైభవంగా చేర్చారు. అనంతరం పంచముఖ గణనాయకుని మేళా తాళాల నడుమ భక్తులు కోలాటం ఆడుతూ ఎంతో ఉత్సాహంగా ఊరేగింపుగా వెళ్లి నిమజ్జన కార్యక్రమం పూర్తి చేశారు.

# అన్నమయ్యలో పారిశ్రామిక పెట్టుబడులకు ఊతం



**వాల్మీకిపురం, మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** అన్నమయ్య జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి డా. ఎన్. యువరాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌తో కలిసి వాల్మీకిపురం మండలం తాటికుంటపల్లి వద్ద పారిశ్రామిక పార్కు కోసం ప్రతిపాదించిన భూములను పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వ పథకం కింద ఫేజ్2 అభివృద్ధికి ప్రతిపాదించిన సుమారు 490 ఎకరాల భూమిని పరిశీలించి, పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతులపై అధికారులతో చర్చించారు. పారిశ్రామిక పార్కుకు నీటి వసతి కల్పించేందుకు సమీప కాలువ నుంచి పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించడం, అందుబాటులో ఉన్న చెరువులను నింపడం వంటి అవకాశాలను పరిశీలించాలని సూచించారు. తగిన మౌలిక వసతులు ఉంటే జిల్లాకు మరిన్ని పరిశ్రమలను ఆకర్షించే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం పీఐపీ పారిశ్రామిక పార్కు పరిధిలో గుర్తించిన భూములను కూడా పరిశీలించారు. పరిశ్రమల స్థాపనకు జిల్లా యంత్రాంగం గుర్తించిన అదనపు భూముల వివరాలను కలెక్టర్ కార్యదర్శికి వివరించారు. అనువైన భూముల వివరాలను సమగ్రంగా పంపిస్తే పరిశ్రమలకు భూముల కేటాయింపునకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కార్యదర్శి తెలిపారు. పర్యటనలో పీలేరు ఆర్డీఓ కే. విజయలక్ష్మి, ఏపీఐఐసీ జెడ్ఎం సురేష్, డీఐసీ జీఎం కిషోర్, తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

● సోమవారం 21 న జరిగే ధర్నాను జయప్రదం చేయండి



**పత్తికొండ మన జనప్రగతి సెప్టెంబర్ 19 :-** ఏపి రైతు సంఘం , వ్యవసాయ కార్మిక సంఘం కౌలు రైతు సంఘలా డిమాండ్ . కూటమి ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి తక్షణమే తాత్కాలిక శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని ఉచిత పంటల బీమా లేనందువలన రైతులు స్వంతంగా బీమా ప్రీమియంగా చెల్లించారు అత్యధికంగా పత్తి పంటకు ఎగరాకు 2000 కట్టారు అత్యధికంగా ఎరువులు కొనుగోలు చేసి పంటలు వేశారు అయితే పెట్టిన పెట్టుబడి నేలపాలు అయింది ఇప్పటికే కొన్ని మండలాల్లోనే కూలీలు వలసలు వెళుతున్నారు జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్ మండల ఉపాధ్యక్షులు మధు కరపత్రాలు పంపిణీ చేసి రైతులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు బనగాన శ్రీనివాసులు, నాగిరెడ్డి ,రాజశేఖర్ నాయుడు అశ్వత్ నాయుడు ,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌లో వేంపల్లి శ్రీ చైతన్య పూర్వ విద్యార్థిని ప్రతిభ



**వేంపల్లె మన జనప్రగతి సెప్టెంబర్ 19: -** నీట్ ప్రవేశ ఫలితాల్లో వేంపల్లె శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి చెర్లోపల్లి హర్షిత ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీటు దక్కించుకున్నారు. ఈ మేరకు ఆమె 478 మార్కులు సాధించి అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీట్ దక్కించుకున్నారు. ఈ మేరకు హర్షిత పాఠశాల కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి కళాశాలకు పిలిపించి ప్రత్యేకంగా అభినందించారు.

మనజనప్రగతి

20 - 09 - 2026

# కొప్పర్తి పారిశ్రామిక ప్రాంత పనులు గడువులోగా పూర్తి చేయాలి

**ఎన్ఐసీడీసీ సీఈఓ రజత్ కుమార్ సైని**

**రూ.1,006 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను అక్టోబర్ 2028 నాటికి పూర్తి చేయాలి**

**కడప,మన జనప్రగతి సెప్టెంబర్ 19:-** కొప్పర్తి పారిశ్రామిక ప్రాంతంలో చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, పారిశ్రామిక పెట్టుబడులకు అనుకూలమైన ప్రపంచస్థాయి వసతులను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఐసీడీసీ) సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ రజత్ కుమార్ సైని తెలిపారు.శనివారం కడప సమీపంలోని కొప్పర్తి ఎన్ఐసీడీసీ పారిశ్రామిక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జేసీ డా. నిధిమీనా, సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావనలతో కలిసి రజత్ కుమార్ సైని పరిశీలించారు. పారిశ్రామిక ప్రాంతంలో జరుగుతున్న మౌలిక వసతుల పనులను పరిశీలించిన అనంతరం గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పనుల పురోగతిని సమీక్షించారు. వివిధ పనుల ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొప్పర్తి దక్షిణ భాగంలో 2,595.74 ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు



తెలిపారు. ప్రపంచస్థాయి పారిశ్రామిక వాతావరణాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భారీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు స్థానికంగా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రాజెక్టులోని అన్ని పనులను అక్టోబర్ 2028 నాటికి పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.కొప్పర్తి పారిశ్రామిక కేంద్రం ద్వారా సుమారు రూ.8,860 కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉండగా, దాదాపు 54,500 మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. మొత్తం రూ.1,006 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో మౌలిక వసతుల పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో 51 కిలోమీటర్ల అంతర్గత రహదారులు, 93 కిలోమీటర్ల వర్షపు నీటి పారుదల వ్యవస్థ, 63 కిలోమీటర్ల తాగునీటి సరఫరా పైపులైన్లు, 15 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.అదేవిధంగా 64 కిలోమీటర్ల మురుగునీటి తరలింపు వ్యవస్థ, 2 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో మురుగునీటి శుద్ధి కేంద్రం, 2 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో ఉమ్మడి వ్యర్థజల శుద్ధి కేంద్రం, 52 కిలోమీటర్ల విద్యుత్ తీగల మార్గాలు, 220 కేవీ, 33 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలు, వంతెనలు, ఇతర అవసరమైన పారిశ్రామిక మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.పారిశ్రామిక ప్రాంతంలో చేపట్టిన ప్రతి పనిని సంబంధిత శాఖలు సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రాజెక్టు లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించేలా చర్యలు తీసుకోవాలని రజత్ కుమార్ సైని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో మురళి, ఏపీఐఐసి డిప్యూటీ జెడ్ఎం కమలాకర్, పరిశ్రమల శాఖ అధికారులు, కొప్పర్తి పారిశ్రామిక వాడలోని వివిధ పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు చర్యలు

**● బయోగ్యాస్, సీ అండ్ డీ ప్లాంట్లను సమర్థవంతంగా వినియోగించాలి: మంత్రి నారాయణ**



**విశాఖపట్నం,మన జనప్రగతి సెప్టెంబర్ 19 :-** నగరంలో ఉత్పత్తయ్యే వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించి, వాటిని ఉపయోగకరమైన వనరులుగా మార్చేందుకు కాపులుప్పాడలోని బయోగ్యాస్, నిర్మాణకూల్చివేత (సీ అండ్ డీ) వ్యర్థాల శుద్ధి ప్లాంట్లను సమర్థవంతంగా వినియోగించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ అధికారులను ఆదేశించారు.శనివారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ సునీల్ కుమార్ రెడ్డి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి మంత్రి ప్లాంట్లను పరిశీలించారు. తడి వ్యర్థాలను మూలస్థాయిలోనే వేరు చేసి బయోగ్యాస్ ప్లాంట్‌కు తరలించే వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. హోటళ్లు, మార్కెట్లు, ఫంక్షన్ హాళ్లు, వాణిజ్య సంస్థల నుంచి వ్యర్థాలు నిరంతరం ప్లాంట్‌కు చేరేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను రోడ్లు, కాలువలు, ఖాళీ ప్రదేశాల్లో పారవేయకుండా సీ అండ్ డీ ప్లాంట్‌కు తరలించేలా సమగ్ర వ్యవస్థను అమలు చేయాలని మంత్రి ఆదేశించారు. ప్లాంట్‌ను నిర్వహించడంలో కాంట్రాక్టర్ విఫలమైతే నిబంధనల మేరకు చర్యలు తీసుకుని జీవీఎంసీ ఆధీనంలోకి తీసుకొని వినియోగంలోకి తీసుకురావాలని పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ సూచించారు.సీ అండ్ డీ వ్యర్థాలతో తయారయ్యే పేవర్ బ్లాకులు, బిల్డింగ్ బ్లాకులు, ఇటుకలను జీవీఎంసీ ఇంజనీరింగ్, అభివృద్ధి పనుల్లో వినియోగించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్, ఇతర జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు

# రాష్ట్రంలోనే అత్యంత మహిమాన్విత ఆలయం పులివెందుల శ్రీ రంగనాథ ఆలయం

**ఆధ్యాత్మిక శాస్త్రవేత్త కే. నందకిషోర్ రెడ్డి**



**పులివెందుల టౌన్ మన జనప్రగతి సెప్టెంబర్ 19:-**రాష్ట్రంలోనే కాక దక్షిణ భారతదేశంలోనే అత్యంత మహిమాన్విత ఆలయం పులివెందుల శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయం అని ప్రముఖ ఆధ్యాత్మిక శాస్త్రవేత్త, అభ్యుదయ ఫౌండేషన్ సీఈవో కె నందకిషోర్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల శ్రీ రంగనాథ స్వామి ఆలయాన్ని శనివారం ఆయన ప్రత్యేకంగా దర్శించారు. సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తమిళనాడులోని కావేరి నది తీరాన ఉన్నటువంటి శ్రీరంగం , శ్రీరంగపట్నం, శివసముద్రం ఆలయాలు గొప్ప క్షేత్రాలుగా మనకు తెలుసని ,అలాంటి మధ్య రంగాల తత్వంతో కూడినటువంటి గొప్ప ఆలయం పులివెందుల శ్రీరంగనాథ స్వామి ఆలయం అన్నారు. దూరాలు పోలేని వారు భారాలు మోయలేని వారు పులివెందులలోని శ్రీ రంగనాథ స్వామి వారిని దర్శిస్తే తమిళనాడులోని ప్రముఖ శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయాలను దర్శించిన పుణ్యం వస్తుందన్నారు. ఒక విధంగా పులివెందుల శ్రీ రంగనాథ స్వామి ఆలయం కూడా మధ్యరంగంగా భారతదేశంలో ప్రసిద్ధి చెందిందన్నారు. ప్రతి భక్తుడు శయన స్థితిలో ఉన్న శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయాలకు క్రమం తప్పకుండా వెళితే వారి కోరికలు నెరవేరుతాయనీ వారికి అన్ని విధాల మంచి జరుగుతుందని అన్నారు. అటువంటి కోవకు చెందిన దే పులివెందుల శ్రీరంగనాథ స్వామి వారి ఆలయం అన్నారు. ఈ ఆలయంలో ప్రతి శుక్రవారం శ్రీ రంగనాథ స్వామి వారు, శ్రీ మహాలక్ష్మి అమ్మవార్లకు ఆరువారాలపాటు తులసి మాలలు సమర్పిస్తే ఆర్థికంగా ,మానసికంగా ఎంతో లబ్ధి చేకూరు తుందని వివరించారు. అంతేకాక ఈ ఆలయ సందర్శన వల్ల అనేక ఆర్థిక, కుటుంబ, శాంతి, ఆరోగ్య పరిస్థితులు మెరుగవుతాయి అన్నారు. ఇక ఆలయంలో నిత్యం పూజాకాంకర్యాలు చేసినప్పుడే ఆలయానికి శక్తి వస్తుందన్నారు. క్రమం తప్పకుండా విష్ణు పారాయణం ,లలితా సహస్ర పారాయణం, హోమాలు, జపతపాలు భజనలు ఇలాంటి కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేయాలని పేర్కొన్నారు. తాను చూసిన ఆలయాల్లో అత్యంత గొప్ప ఆలయం పులివెందుల శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయం అన్నారు .ఈ స్వామివారిని గతంలో రామానుజుల వారు వారి శిష్యులు భట్టాచార్యుల వారు , ప్రముఖవ్యాకారుడు అన్నమయ్య ,చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు దర్శించారన్నారు.అలాగే శ్రీకృష్ణదేవరాయల వారు ఈ ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఇలాంటి ఈ గొప్ప ఆలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇకపోతే ఈ ఆలయ దర్శనకు రావడానికి ముఖ్య కారణం పులివెందులకు చెందిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి అన్నారు .ఆయన ఆహ్వానం మేరకు ఈ ఆలయాన్ని సందర్శించడం వల్ల ఎన్నో గొప్ప విషయాలు తాను తెలుసుకున్నట్లు వివరించారు. రాష్ట్ర



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ ఆలయం పట్ల దృష్టి సారించి టీటీడీ ఆలయ పరిధిలోకి దీన్ని తీసుకొచ్చి ఇక్కడ నిరంతరం హోమాలు ,జప తపాలు, పూజలు ఇతర కార్యక్రమాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ఈ ప్రాంతానికి చెందినటువంటి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కూడా ఈ విషయాన్ని విన్నవిస్తానని ఆయన పేర్కొన్నారు .ప్రతి ఒక్కరు ఈ ఆలయాన్ని సందర్శించి తమ అన్ని విధాల సక్రమంగా ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. **.శ్రీ రంగనాథ స్వామి వారికి పూజలు నిర్వహించిన ఆధ్యాత్మిక శాస్త్రవేత్త నందకిషోర్ రెడ్డి.** అంతకుమునుపు పులివెందుల శ్రీ రంగనాథ స్వామి వారికి ఆధ్యాత్మిక శాస్త్రవేత్త నందకిషోర్ రెడ్డి తో పాటు ,సుమన్ టీవీ భక్తి ఛానల్ సీఈఓ గీతాంజలి ,భక్తి ఛానల్ డైరెక్టర్ కార్తీక్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలను పరిశీలించి ఇక్కడ చేయవలసిన పలు కార్యక్రమాలను, పూజా విధి విధానాలను వివరించారు. అనంతరం వారు తూర్పు వీరాంజనేయ స్వామి ఆలయంను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రంగనాథ స్వామి వారి ,తూర్పు వీరాంజనేయ స్వామి వారి చరిత్ర ,వివిధ కథనాలను ప్రముఖ రచయిత సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు రాయల్ ద్వారా వారు తెలుసుకున్నారు. ఈ ఆలయాల గొప్పతనాన్ని ఈ ఆలయ ఏర్పాటుకు వెనక ఉన్న కథనాలను పురాణ కథలను వారికి రంగనాయకులు వివరించారు .ఈ కార్యక్రమాలలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కెవి రమణ, ఆలయ పూజారులు శశిధర్ శర్మ, నరసింహ శర్మ, కృష్ణ రాజేష్ శర్మ, డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రామిశెట్టి శివశంకర్ ,శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత ఆరవేటి నారాయణరెడ్డి, మానవత సంస్థ ప్రతినిధులు రిటైర్డ్ కొండారెడ్డి , గుప్తా మెడికల్స్ అధినేత శ్రీ రంగనాథ ట్రస్ట్ ఉపాధ్యక్షులు దినేష్ గుప్తా, ప్రతినిధులు మల్లికార్జున,టిడిపి నాయకుడు జ్ఞానేశ్వర్ నాయుడు ,పలువురు హిందూ జేఏసీ నాయకులు హిందూ ప్రతినిధులు పాల్గొన్నారు.


# ఐదేళ్ల సేవలకు ఆత్మీయ వీడ్కోలు

**● చివరి సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనుల ప్రస్తావన**

**● గ్రామాల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యం**

**● నాగెళ్ల సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం**





**వేముల మన జనప్రగతి సెప్టెంబర్ 19:-**వేముల మండల ప్రజాప్రతినిధుల ఐదేళ్ల సేవలకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. మండల అభివృద్ధిలో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీల సమష్టి కృషి అభినందనీయమని జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ పేర్కొన్నారు. శనివారం వేముల మండల ప్రజా పరిషత్ కార్యాలయ సభాభవనంలో ఎంపీడీఓ శారదమ్మ ఆధ్వర్యంలో, ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ అధ్యక్షతన చివరి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ 2021లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సహకారం, ప్రత్యేక చొరవతో మండలంలో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు అందించిన సహకారం మరువలేనిదన్నారు.గత ఐదేళ్లలో మండలంలోని గ్రామాల్లో డ్రైనేజీ, తాగునీరు, సాగునీరు, పాఠశాలల అభివృద్ధి, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టళ్లకు మౌలిక వసతులు, లింకు రోడ్లు, ప్రహరీ గోడలు తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేశారని తెలిపారు.రాబోయే రోజుల్లో మండలంలోని అన్ని పంచాయతీల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. అర్హులైన ప్రజలందరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని, గ్రామాల్లో వీధి దీపాలకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సూచించారు.రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని, సబ్సిడీపై డ్రిప్, స్ప్రింక్లర్లను అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఎక్కడైనా రెవెన్యూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి పనులపై వివరించారు. **ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం...**గత ఐదేళ్లుగా ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులుగా సేవలందించిన వారిని మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివరెడ్డి, జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వారికి జ్ఞాపికలు, మెమెంటోలు అందజేశారు. అనంతరం జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివరెడ్డిని ఎంపీటీసీలు, మండల సిబ్బంది ఘనంగా సన్మానించారు. **సేవలకు గుర్తుగా మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు..** సర్వసభ్య సమావేశం అనంతరం ఎంపీటీసీలు, ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది కలిసి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఐదేళ్ల సేవలకు గుర్తుగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ఆధ్వర్యంలో పాల్గొన్న వారికి భోజన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగెళ్ల సత్య ప్రభావతమ్మ, వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, నీలావతి, ఎంపీటీసీలు మరక మల్లారెడ్డి, గీతాంజలి, రామచంద్రరెడ్డి, బాబ్జాన్, లక్ష్మీదేవి, కోఆప్షన్ సభ్యుడు మా పిరా, డిప్యూటీ ఎంపీడీఓ రంగయ్య, వ్యవసాయ అధికారి ఓబులేష్, పీఆర్ఏఈ అబ్దుల్లా, ఏపీఎం ఆంజనేయులు, ఐసీడీఎస్ అధికారులు హసీనా, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174